# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



DOWNLOAD APP
విశ్వంవాయిస్
DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్
ముఖ్య విశేషాలు:
* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 231 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శుక్రవారం 12 ఏప్రిల్ 2024 పేజీలు : 12 వెల: 2/-




## ఏపీ ఎన్నికలకు 18న నోటిఫికేషన్

**మద్యం అక్రమ రవాణాపై నిఘా**

**వెబ్‌క్యాస్టింగ్,జిపిఎస్‌తో అనుసంధానం**

**ప్రధాన ఎన్నికల అధికారి మీనా ఆదేశాలు**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో 2024 సార్వత్రిక ఎన్నికలకు ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల చేస్తామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు. గురువారం ఆయన నెల్లూరులో పర్యటించారు. 18 నుంచి 25 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంది. ఏప్రిల్ 26న పరిశీలన జరుగుతుంది. ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. మే 13న రాష్ట్రంలో పారదర్శకంగా, స్వేచ్ఛగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం అక్రమ రవాణాను నియంత్రించేందుకు వెబ్‌క్యాస్టింగ్, జిపిఎస్ సాంకేతికత ద్వారా నిఘా పెంచేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

మద్యం తయారీ సంస్థలు, మద్యం గోడౌన్లలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, మద్యం తయారీ, నిల్వ చేసేటువంటి కీలక స్థానాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని గురువారం

వివరాలు 2లో..



# జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించండి..

**ప్రజా పాలన - సంక్షేమ ప్రభుత్వమే కుటమి ధ్యేయం పవన్ - చంద్రబాబు పిలుపు**

**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )** జనసేన , తెదేపా, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంయుక్తంగా పేర్కొన్నారు. పి. గన్నవరం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి సత్యనారాయణను, అమలాపురం ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ నీ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూటమి అభ్యర్థులను అఖండ భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు.

ఒక్క ఓటు చాన్స్ తో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అరాచక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా , అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నరు . గురువారం తెలుగుదేశం , జనసేన, బిజెపి కూటమి తరపున సార్వత్రిక ఎన్నికలలో భాగంగా అంబాజీపేటలో హెూటల్ గణపతి ఎదురుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు అధిక సంఖ్యలో తెదేపా, జనసేన, బిజెపి నాయకులు నాయకులు పాల్గొన్నారు. తొలుత అంబాజీపేట జడ్పీ హైస్కూల్లో చంద్రబాబు నాయుడుకి, పవన్ కళ్యాణ్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ , నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని సంయుక్తంగా పేర్కొన్నారు. దళిత ప్రభుత్వ పథకాలు రద్దు చేశారని అన్నారు. కుటమి అధికారంలోకి రాగానే దళిత ప్రభుత్వ పథకాలను తిరిగి ప్రవేశపెడతామని అన్నారు.

అందాల సీమ కోనసీమలో మంచినీళ్లు అడిగితే కొబ్బరినీళ్లు ఇచ్చే మనసు మీది అని అన్నారు. పచ్చని కోనసీమలో ఇంటర్ నెట్ ఆపేసి... ప్రజల మధ్య చిచ్చు పెట్టే చలి కాసుకున్న వ్యక్తి జగన్ అని అన్నారు. అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డిఎస్సిపైనే అని తెలిపారు. 2014 లో పోటీ చేయకుండా ఎన్డీఏ కి సహకరించిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు. మూడు జెండాలు వేరు..కానీ. మూడు పార్టీ లు అజెండా ఒకటే అని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో

వివరాలు 2లో..





## నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల..

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ ఇంటర్ ఫలితాలు రేపు విడుదల కానున్నాయి. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఫస్టియర్, సెకండియర్ రిజల్ట్స్ ఇంటర్ బోర్డు ప్రకటించనుంది. రికార్డుస్థాయిలో 22 రోజులలోనే ఇంటర్ బోర్డు ఫలితాలు ప్రకటించనుంది. మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా, పరీక్షలకు 10,53,435 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ఫస్టియర్‌కి 5,17,570 మంది విద్యార్థులు, ఇంటర్ సెకండియర్ 5,35,865 మంది విద్యార్థులు హాజరయ్యారు. సరికొత్త టెక్నాలజీతో లీకేజ్‌కి ఇంటర్ బోర్డు అడ్డుకట్ట వేసింది. ప్రత్యేక బార్ కోడ్‌తో పాటు ప్రశ్నాపత్రంలోని ప్రతీ పేజీపై సీరియల్ నంబర్లతో లీకేజ్ జరగకుండా పకడ్బందీగా పరీక్షలను నిర్వహించింది.



### ఈ నెల 18న నారా లోకేష్ నామినేషన్ దాఖలు

వివరాలు 2లో..

## మీరు నా బద్ద శత్రువుతో వెళ్తూ.. నన్నూ రమ్మంటే ఎలా?..

**పవన్ కల్యాణ్ పై ముద్రగడ విమర్శలు**

**పవన్ కల్యాణ్ కు తానెందుకు సపోర్ట్ చేయాలన్న ముద్రగడ**

**కాపు యువత జీవితాలతో ఆడుకోవద్దని పవన్ కు సూచన**

**జగన్ మరోసారి సీఎం కావడం ఖాయమని వ్యాఖ్య**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్** జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కాపు నేత, వైసీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం మరోసారి విమర్శలు గుప్పించారు. పవన్ కల్యాణ్ తెరచాటు రాజకీయం చేస్తూ, సినిమాల్లోని క్యారెక్టర్ ఆర్టిస్టులతో తనను తిట్టిస్తున్నారని మండిపడ్డారు. పవన్ కు దమ్ముంటే ప్రెస్ మీట్ పెట్టి తన గురించి నేరుగా మాట్లాడాలని సవాల్ విసిరారు. తాడేపల్లిగూడెంలో ఈరోజు కాపు ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ముద్రగడ ఈ వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ కు సపోర్టు చేయాలని కొందరు అంటున్నారని... అసలు పవన్ కు తాను ఎందుకు సపోర్ట్ చేయాలని ముద్రగడ ప్రశ్నించారు. ముద్రగడను మీరు ఎందుకు అవమానించారని చంద్రబాబును

వివరాలు 2లో..

## మోసానికే బ్రాండ్ అంబాసడర్ జగన్: షర్మిల

**జాబు కావాలంటే జగన్ కావాలనే ఘరానా మోసానికి తెరలేపారన్న షర్మిల**


**ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలని ఎద్దేవా**

**గౌరవంగా చెప్పుకునే ఒక్క ఉద్యోగాన్నైనా భర్తీ చేశారా అని ప్రశ్న**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ సీఎం జగన్ పై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. జాబు కావాలంటే బాబు రావాలని చంద్రబాబు గతంలో మోసం చేశారని... ఇప్పుడు జాబు రావాలంటే జగన్ కావాలని జగన్ రెడ్డి ఘరానా మోసానికి తెర లేపారని దుయ్యబట్టారు. 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 23 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని గద్దెనెక్కిన వీరు ఈ ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, జంబో డీఎస్సీ, ఏపీపీఎస్సీ నుంచి వరుస నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పి, నిరుద్యోగులను నమ్మించి నిండా ముంచారని దుయ్యబట్టారు. మోసానికే బ్రాండ్ అంబాసడర్ జగన్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వ అవసరాల కోసం వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి 2 లక్షల ఉద్యోగాలను ఇచ్చామని చెప్పుకోవడం తప్పు... గౌరవంగా చెప్పుకునే ఒక్క ఉద్యోగాన్నైనా భర్తీ చేశారా అని ప్రశ్నించారు. ఇప్పటికే వివిధ శాఖల పరిధిలో 2.25 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని... ఇది జగన్ మార్క్ పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.



## ముందుగానే రుతుపవనాలు..!



న్యూఢిల్లీ : రాబోయే వానాకాలం సీజన్‌లో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. ఎల్‌నినో పరిస్థితులు పూర్తిగా తొలగిపోయి.. లా నినా పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొంది. హిందూ మహాసముద్ర ద్విధ్రువ (ఐడిఒ) పరిస్థితులతోపాటు లానినా పరిస్థితులు ఏకకాలంలో యాక్టివ్‌గా మారుతుండడంతో రుతుపవనాలు ముందుగానే వచ్చే అవకాశాలున్నాయని అంచనా వేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఎండలు తీవ్రంగా ఉన్నాయి. కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాల్లో మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో తాజా సమాచారం అందరికీ ఊరటనిస్తోంది. రుతుపవనాల అల్పపీడనాలు పశ్చిమ, వాయవ్య భారతదేశం, ఉత్తర అరేబియా సముద్రంవైపు విస్తరించి స్థిరమైన పంథాను అనుసరిస్తాయని ఐఎండి భావిస్తున్నది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో వర్షపాతం పెరుగుతుందని, సాధారణ వర్షపాతానికి మించి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నది.

# ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసిన సీబీఐ

- మద్యం కేసులో విచారించేందుకు కోర్టు అనుమతి తీసుకున్న సీబీఐ
- జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైల్లో ఉన్న కవిత
- జైల్లో కవితను విచారించనున్న సీబీఐ
- జైల్లో ఉన్న నన్ను సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తుంది?: కోర్టులో కవిత పిటిషన్
- తనను సీబీఐ అదుపులోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో కవిత పిటిషన్

ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సీబీఐ నేడు అరెస్ట్ చేసింది. ఆమె ప్రస్తుతం ఈడీ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైల్లో ఉన్నారు. ఇప్పటికే ఆమెను ఈడీ కస్టడీలోకి తీసుకొని విచారించింది. ఇప్పుడు సీబీఐ ఆమెను తీహార్ జైల్లోనే ప్రశ్నించనుంది. సీబీఐ గత ఏడాది హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో విచారించింది. ఆమెను మరోసారి విచారించేందుకు రౌస్ అవెన్యూ ప్రత్యేక న్యాయస్థానంలో సీబీఐ అనుమతి తీసుకుంది. ఈ క్రమంలో ఆమెను ఈరోజు కస్టడీలోకి తీసుకుంది. కవితను పది రోజుల పాటు తమ కస్టడీకి కోరే యోచనలో సీబీఐ ఉంది. కాగా, కవిత రెగ్యులర్ బెయిల్‌పై ఈ నెల 16న కోర్టులో విచారణ జరగనుంది.



**జైల్లో ఉన్న నన్ను సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తుంది?: కోర్టులో కవిత పిటిషన్**

తీహార్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న తనను సీబీఐ అదుపులోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ తనకు

వివరాలు 2లో..

## పిఠాపురంలో పవన్ కల్యాణ్‌దే విజయం : హైపర్ ఆది

**స్టార్ క్యాంపెయినర్లను ప్రకటించిన జనసేన**

**పిఠాపురం చేరుకున్న హైపర్ ఆది**

**పిఠాపురంలో పవన్ కు అపూర్వ స్పందన వస్తోందని వెల్లడి**

**పవన్ లక్షకు పైగా ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా**

**పిఠాపురం విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్లుగా నాగబాబు, పృథ్వీ, అంబటి రాయుడు, హైపర్ ఆది, జానీ మాస్టర్, గెటప్ శ్రీను, మొగలిరేకులు సాగర్ లను



వివరాలు 2లో..

# ఎడిటర్ వాయిస్

## యుద్ధోన్ముఖంగా మరోసారి జపాన్!

రెండవ ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన జపాన్ మిత్రదేశాల కూటమి నిర్దేశించిన మేరకు మిలిటరీ బదులు ఆత్మరక్షణ దళాలను ఏర్పాటుచేస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించుకుంది.

ఇటీవలి కాలంలో అక్కడి పాలకవర్గం తిరిగి మిలిటరీని ఏర్పాటు చేయాలని, రణతత్పర దేశంగా మారాలని, ప్రపంచ రాజకీయాల్లో తనవంతు పెత్తనం చెలాయించాలని చూస్తున్నది. బుధవారం నాడు వాషింగ్టన్ లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్–జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా బలమైన రక్షణ సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలన్న ప్రతిజ్ఞ ఆ దిశలో వేసిన ముందుడుగు, ప్రపంచానికి ప్రమాద ఘంటిక మోగించినట్లుగా భావించాలి. చైనాను అడ్డుకోవటం ఈ దేశాల దీర్ఘకాలిక వ్యూహమే అయినప్పటికీ దాన్ని ఎన్నికల ప్రయోజనాలకు ఉపయోగించుకొనేందుకు కూడా చూస్తున్నారు. జపాన్ ప్రధాని కిషిడా మీద జనంలో తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు ఇటీవలి సర్వేలు వెల్లడించాయి. నవంబరులో జరిగే ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ రూపంలో జో బైడెన్ తీవ్ర సవాలును ఎదుర్కొంటున్నాడు. ఈ పూర్వరంగంలో జనం దృష్టిని మళ్లించేందుకు చైనా బూచిని చూపారని కూడా భావిస్తున్నారు.

ఆసియా–పసిఫిక్ ప్రాంతం లేదా మరెక్కడైనా యధాతథ స్థితిని మార్చేందుకు బలప్రయోగం లేదా ఒత్తిడి ద్వారా ఎవరైనా ప్రయత్నిస్తే దృఢంగా ఎదుర్కొంటామని ఇరువురు నేతలు అన్నారు.చైనాతో సవాళ్లను ఎదుర్కొనేం దుకు చేస్తున్న కృషిని కొనసాగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఉక్రెయిన్ ఈ రోజు రష్యా దురాక్రమణకు గురైంది రేపు తూర్పు ఆసియా కావచ్చని జపాన్ ప్రధాని ఆరోపించాడు. త్వరలో అమెరికా, జపాన్, బ్రిటన్ మిలిటరీ విన్యాసాలు జరపనున్నాయని, అవి ఏ ఒక్కదేశానికీ వ్యతిరేకం కాదని జో బైడెన్ అన్నాడు. ఒంటరిగా లేదా మరోదేశంతో కలసి ఎవరు సైనిక విన్యాసాలు జరిపినా, వాటిలో భాగంగా ఆయుధ ప్రయోగాలు, ప్రదర్శనలు చేసినా అది బల ప్రదర్శన, కొన్ని దేశాలను భయపెట్టేందుకు తప్ప మరొకటి కాదు. బుధవారం నాడు రెండుదేశాల అధినేతలు చేసిన ప్రకటనలు ఏదో ఆకస్మికంగా చేసినవి కాదు. మరింత దూకుడుగా మిలిటరీ కూటమిని మార్చేందుకు ఏడాది క్రితమే అమెరికా–జపాన్ చేసిన ప్రకటనను జపాన్ కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకించింది. అమెరికా మిలిటరీ కమాండ్ ఆధీనంలో జపాన్ స్వయం రక్షక దళాలను ప్రతిదాడులు చేసేవిగా, ఇతర సామర్ధ్యాలను పెంచేందుకు చూస్తున్నారని, అవసరమైనపుడు శత్రుదేశాలను దెబ్బతీ స్తామని బహిరంగంగా చెప్పటమేనని కూడా పేర్కొన్నది. ఇప్పటివరకు ఉన్న ఇరుదేశాల ఒప్పందానికి ఇది పూర్తి వ్యతిరేకమని కమ్యూనిస్టు పార్టీ చెప్పింది.రెండవ ప్రపంచ యుద్ధం తరువాత తీసుకున్న విధానాన్ని కేవలం ఒక మంత్రివర్గ తీర్మానంతో మార్చి వేస్తున్నారని, పార్లమెంటు ను, దేశ ప్రజలను సంప్రదించలేదని విమర్శించింది. హిరోషిమా, నాగసాకీ ఉదంతాలను చూసిన తరువాత మరోసారి తమ దేశం మిలిటరీ శక్తిగా మారకూడదని, శాంతికి ముప్పుతేకూడదని జపనీయులు భావిస్తున్నారు.

తమను చక్రదిగ్బంధనం చేసేందుకే ఇదంతా అని చైనా భావిస్తున్నది.దానికి అనుగుణంగా తన మిలిటరీ శక్తిని అది మెరుగు పరుచుకుంటున్నది. తైవాన్ దీవి చైనాలో అంతర్భాగమే అయినప్పటికీ దాన్ని బలవంతంగా విలీనం చేసుకొనేందుకు అంగీకరించేది లేదని అమెరికా, దాన్ని సమర్ధించే దేశాలు ఒకవైపు పదేపదే చైనాను రెచ్చగొడుతున్నాయి. మరోవైపు దక్షిణ చైనా సముద్రంలోని దీవులను ఆక్రమించుకొనేందుకు చైనా పూనుకున్నదని, నౌకా రవాణా స్వేచ్ఛగా జరిగేందుకు అవరోధాలు సృష్టిస్తున్నదనే ఆరోపణలతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలను సృష్టిస్తున్నాయి. చైనా ఆధీనం లోని కొన్ని దీవులు తమవంటూ ఫిలిప్పైన్స్ ఇటీవల వాటిలో ప్రవేశించేందుకు చూడటం దానిలో భాగమే.ప్రబల అర్థిక శక్తిగా ఎదుగుతున్న చైనాను దెబ్బతీసేందుకు అమెరికా దీర్ఘకాలంగా పన్నుతున్న వ్యూహాలలో జపాన్ కీలకమైనది. వర్తమాన రాజ్యాంగం ఉనికిలో ఉన్నంత వరకు జపాన్ ఏ మిలిటరీ కూటమిలోనూ చేరేందుకు అవకాశం లేదు. అందుకే పక్కదారులు వెతుకుతున్నారు. జపాన్ మీద అమెరికా రుద్దిన రక్షణ ఒప్పందం పేరుతో అమెరికా మిలిటరీ అక్కడ తిష్టవేసిం ది. చతుష్టయ భద్రతా సంప్రదిం పులు(క్వాడ్) పేరుతో అమెరికా, జపాన్, భారత్, ఆస్ట్రేలి యా ఒక కూటమిగా ఉండగా, ఆస్ట్రేలియా, బ్రిటన్, అమెరికా(అకుస్) మరో కూటమిగా ఏర్పడ్డాయి. దీనిలో జపాన్ను చేర్చేందుకు అడ్డదారి వెతుకుతున్నారు. ఈ పరిణామాలన్నీ ఆసియాలో ప్రత్యేకించి తూర్పు ఆసియాలో ఆందోళన కలిగిస్తున్నాయి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# మొత్తం పార్టీలు 3,345

### గుర్తింపులేని రిజిస్టర్ పార్టీలు 2764 - ఉనికిలో లేనివి మరో 218 పార్టీలు

ప్రస్తుతం అన్ని రాష్ట్రాల్లో కలిపి ఏకంగా 3,345 రాజకీయ పార్టీలు ఉన్నట్లు తేలింది. ఇందులో జాతీయ పార్టీలు ఆరే ఉండగా, మిగిలినవన్నీ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన పార్టీలు, గుర్తింపు లేకుండా కేవలం రిజిస్ట్రేషన్ మాత్రమే చేయించుకున్న పార్టీలు ఉన్నాయి. వీటికి అదనంగా రిజిస్ట్రేషన్ దశలో ఉన్నవి ఇంకొన్ని వందల్లోనే ఉన్నట్లు చెబుతున్నారు. జాతీయ పార్టీల్లో భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్, భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్), బహుజన్ సమాజ్ పార్టీ, ఆమ్ ఆద్మీ, నేషనల్ పీపుల్స్ పార్టీ ఉన్నాయి. గుర్తింపు లేకుండా, ఎన్నికల కమిషన్ వద్ద రిజిస్టర్ అయిన పార్టీలు మరో 2,764 ఉన్నట్లు తేలింది. వీటిల్లో ఆంధ్రప్రదేశ్‌లోనే పదుల సంఖ్యలో పార్టీలు ఉన్నట్లు తేలింది. తెలుగు జనతా పార్టీ, తెలుగు రాష్ట్ర శక్తి, తెలుగు విజయం, తెలుగు ప్రజాపథం, తెలుగు కాంగ్రెస్, తెలుగు బహుజన పార్టీలంటూ ఎనిమిది పార్టీలు ఉన్నాయి. ఆంధ్రా పేరుమీద కూడా ఆంధ్రా చైతన్య పార్టీ, రాష్ట్ర సమైక్య సమితి, పెన్షనర్ల పార్టీ, రాష్ట్ర ప్రజాసమితి వంటివి నాలుగు రిజిస్టర్ అయి ఉన్నాయి.

#### రద్దు చేసినవీ ఎక్కువే..

దేశ వ్యాప్తంగా 282 పార్టీలను డీలిస్ట్ చేస్తూ ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందినవి ఎక్కువగానే ఉన్నాయి. వీటిల్లో అఖిల భారత మహిళా డెమోక్రటిక్ ఫ్రంట్, బి వైఎస్ఆర్ కాంగ్రెస్ (భారతీయ యువత సమత రాష్ట్రీయత) పార్టీ, ఇరడియన్స్ ఫ్రంట్, జాతీయ తెలుగు అభివృద్ధి సేవా సమూహం, మన పార్టీ, ప్రజా భారత్ పార్టీ, ప్రజా చైతన్య పార్టీ, సెక్యులర్ డెమొక్రటిక్ లేబర్ పార్టీ, సూరజ్ పార్టీ వంటివి ఉన్నాయి.

#### ఉనికిలో లేకుండా

దేశ వ్యాప్తంగా 218 పార్టీలు ఉనికిలో లేకుండా ఉన్నాయని ఎన్నికల కమిషన్ గుర్తించింది. ఎన్నికల సమయంలో ఓటర్లను ఏమార్చేందుకుగానూ ఒకే పేరుతో వచ్చేలా కొన్ని పార్టీలను రిజిస్టర్ చేయడం కూడా పరిపాటిగా మారింది. ఈ పార్టీలు కేవలం సింబల్ కోసమే బరిలోకి దిగేందుకు కూడా ప్రయత్నించిన ఘటనలు కనిపించాయి. ఇందులో తెలుగు రాష్ట్రాలకు సంబంధించి అఖిలాంధ్ర మహాదేశం, ఆల్ ఇండియా ముక్తిదళ్, ఎపి నవోదయ ప్రజా పార్టీ, భారత్ అభ్యుదయ పార్టీ, నేషనలిస్టిక్ తెలంగాణ రాష్ట్ర సమితి వంటివి ఇన్ యాక్టివ్‌గా ఉన్నట్లు ఇసి ప్రకటించడం గమనార్హం.

#### సీట్లు కన్నా పార్టీలు ఎక్కువ

దేశంలో 543 లోక్‌సభ స్థానాలుండగా, పార్టీలు అంతకు మించి ఆరు రెట్లు ఎక్కువగా ఉండడం ఆశ్చర్యం కలిగించేదే. అంటే ఒక్కో స్థానానికి 6.16 శాతం పార్టీలు నమోదై ఉన్నాయి. అలాగే గత ఎన్నికల్లో 8,039 మంది అభ్యర్థులు బరిలోకి దిగగా, పార్టీలు మాత్రం మూడు వేలకు పైగా ఉండడం గమనార్హం.

### ప్రజల్లోకి వెళ్లి ధైర్యంగా

# ఓటు అడిగే హక్కు మనకే ఉంది



**రాజానగరం విశ్వంవాయిస్ న్యూస్**

అసంతృప్తికి తావులేకుండా సమిష్టి కృషి చేయాలి ఎమ్మెల్యేజక్కంపూడి రాజా.సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లి కార్యకర్తలు వివరించాలి : డా గూడూరి శ్రీనివాస్ రాజమహేంద్రవరం పార్లమెంటు అభ్యర్థి. ఈ రోజు జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించి న ప్రముఖులు. సిఎం జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి,సంక్షేమకార్యక్ర మాలను వివరించి ధైర్యంగా ఓటు అడిగే హక్కు వైసిపి కే ఉందన్నారు తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులురాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొ న్నారు. రాజానగరం మండలం రాధేయపాలెం గ్రామం నందు శ్రీకృష్ణ పట్నం,రాధేయపాలెం,కొత్త తుంగ పాడు,పాత తుంగపాడు గ్రామాలకు సంబంధించిన నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదినం సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ఒకవైపున అభివృద్ధి, మరోవైపు సంక్షేమం, ఇళ్లపట్టాలు, వ్యవసాయానికి పెద్దపీట వేయడం, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం, వైద్య సేవలు అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలను చేశామని ఆయన గుర్తు చేసారు. ఇప్పటి అభివృద్ధిని గతంతో పోలిస్తే నక్కకు నాగలో కానికి ఉన్నంత తేడఉందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో ఎక్కడైనా చిన్నా చితక అసంతృప్తి ఉంటె సరిచేసు కుని సమిష్టిగా కృషి చేయాలని రాజా కోరారు. ఇక రాజానగరం నియోజక వర్గాన్ని యువకుడైన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అద్భుతంగా అభివృద్ధి చేసారని, జక్కంపూడి కుటుం బంతో గల అనుబంధం కారణంగా రాజా ప్రోత్సాహం తో రాజకీయా ల్లోకి వచ్చిన తనకు రాజమండ్రి ఎంపీ టికెట్ ను సీఎం జగన్ ఇచ్చారని ఆయన చెబుతూ ఫ్యాన్ గుర్తుకి ఓటువేసి తనను,రాజాను గెలిపించాలని తద్వారా మరోసారి జగన్ సీఎంను చేయాలని డా.గూడూరి కోరారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి పెద్ద వెంకన్న, దూలం పెద్ద, గండినాని బాబు, కొండపల్లి దుర్గారావు, గంగి శెట్టి సోమేశ్వర రావు, మందారపు వీర్రాజు, కాము, వేమగిరి కృష్ణ, శివరామ కృష్ణ, మారుకుర్తి వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు...


# ఈ నెల 18న నారా లోకేష్ నామినేషన్ దాఖలు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 18వ తేదీన నామినేషన్ వేయనున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎదుట దాఖలు చేయనున్నారు. తనను ఈసారి మంగళగిరి ప్రజలు ఆశీర్వదిస్తారని, తనపై ప్రజలకు నమ్మకం ఉందని నారా లోకేష్ తెలిపారు. కాగా ఈ నెల 18న ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడనుంది. నోటిఫికేషన్ వెలువడిన తొలి రోజే లోకేష్ నామినేషన్ వేయనుండటం విశేషం. 2019 ఎన్నికల్లో నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈసారి కూడా అక్కడి నుంచే బరిలోకి దిగుతున్నారు. ఈ నెల 18వ తేదీన జరిగే నామినేషన్ కార్యక్రమానికి పెద్దయెత్తున పార్టీ అభిమానులు, కార్యకర్తలు హాజరు కానున్నారు.

## ఏపీ ఎన్నికలకు 18న నోటిఫికేషన్







(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా సంస్థలు, గోడౌన్లకు వచ్చి వెళ్లే వాహనాలు, మద్యం తరలించే వాహనాలకు జిపిఎస్ కనెక్టివిటీని ఏర్పాటు చేయాలన్నారు. తయారీ సంస్థల నుంచి మద్యం షాపులు, బార్లు ఇతర సంస్థలకు సరఫరా చేస్తున్న వాహనాలపై జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను అంతా వెబ్ క్యాస్టింగ్ ద్వారా గమనించేలా సిఇఒ కార్యాలయం, జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేయాలన్నారు. ఈ నెల 15లోపు వెబ్‌క్యాస్టింగ్, జిపిఎస్ ట్రాకింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

#### రూ.100 కోట్లకు పైగా నగదు, లిక్కర్, డ్రగ్స్ జప్తు

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత నుంచి రాష్ట్రంలో రూ.100 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్ ఇతర వస్తువులను జప్తు చేశామని మీనా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షెడ్యూల్ వచ్చిన 24 గంటల్లోనే రూ.197.66 లక్షల విలువైన వస్తువులను జప్తు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.2 కోట్ల నగదు, రూ.12 కోట్లు విలువ చేసే 6,14,837.76 లీటర్ల లిక్కర్, సుమారు రూ.3 కోట్లు లక్షల విలువైన 11,54,618,90 గ్రాముల ప్రెషస్ మెటల్స్, రూ.2.42 కోట్లు విలువైన ఫ్రీ బీస్సు (ఉచితాలు), రూ.7 కోట్ల విలువైన 9,84,148 ఇతర వస్తువలను జప్తు చేశామని వివరించారు.

## జనసేన , టీడీపీ, బిజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించండి

(మొదటిపేజీ తరువాయి)

స్కిల్ డెవలప్మెంట్ , మెగా డీఎస్సీ, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని యువతకు భరోసాని ఇచ్చారు. వాలంటీర్లు పదివేల రూపాయలు గౌరవ వేతనాన్ని ఇస్తామని అన్నారు. పెన్షన్ 4000 రూపాయలు చేస్తామని అన్నారు . సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. కొండేటి చిట్టిబాబుకి ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేనిది అని అన్నారు. కాపుల్లో కూడా ఇక్కడ పేదరికం ఉంది...వారికి కోసం సంవత్సరానికి వెయ్యి కోట్లు ఖర్చు పెట్టిన పార్టీ తెలుగుదేశం అని పేర్కొన్నారు. పి. గన్నవరం నియోజకవర్గంలో అప్పనపల్లి , ఊడిమూడి లంక ప్రతి సంవత్సరం గోదావరి వచ్చి మునిగిపోతుందని కుటమి అధికారంలోనికి రాగానే రహదారులు బ్రిడ్జిలు నిర్మిస్తామని అన్నారు . గోదావరి పరివాహక ప్రాంతాల వద్ద వరద ప్రాంతాల్లో రివిట్ మెంట్లు, కాజ్ వేలు నిర్మించే బాధ్యత కుటమిది అని తెలిపారు. కోనసీమలో కొబ్బరికి మద్దతు ధర కొనుగోలు చేస్తామని అన్నారు. దళితులకు వైసీపీ ప్రభుత్వంలో భద్రత లేదని అన్నారు ఎమ్మెల్సీ అనంతబాబు తన సొంత డ్రైవర్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసినప్పటికీ ఇప్పటివరకు బాధిత కుటుంబానికి న్యాయం చేకూర్చలేదని అన్నారు. స్వర్గీయ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి కోనసీమను ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ఆయన బ్రతికి ఉంటే నేటికీ రైలు సదుపాయం కూడా వచ్చేదని అన్నారు . కుటమి అధికారుల్లోనికి రాగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమల జిల్లాలో రైలు పరుగులు పెడుతుందని అన్నారు, కోనసీమను ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కోనసీమలో డొక్కా సీతమ్మ పుట్టిన గడ్డ అని అన్నారు కోనసీమలో ప్రేమ, ఆప్యాయతలకు నిలయం అని అన్నారు. ఎవరింటికైనా వెళ్లి నీళ్లు అడిగితే కొబ్బరి నీళ్లు ఇస్తారని తెలిపారు. అలాంటిది వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతులను పట్టించుకోవడంలేదని అన్నారు. కోనసీమలో గంగ బొండాలకు పెట్టింది పేరు అని అన్నారు. అలాంటిది ఒక గంగా బొండం చెట్టు కూడా లేదని అన్నారు. అంబాజీపేటలో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉన్నప్పటికీ కోకోనట్ బోర్డు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని అన్నారు . కూటమి ఏర్పడగానే కోకోనట్ బోర్డు ఏర్పాటు చేస్తామని అన్నారు. కొబ్బరి మొక్కలు వైసీపీ నాయకులకు మాత్రమే తరలిపోతున్నాయని రైతులకు అందడం లేదని అన్నారు. త్రివేణి సంగమం లాగా కూటమిలో బిజెపి, తెదేపా, జనసేన ఈ మూడు పార్టీలు కలిపితేనే కూటమి అయిందని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కూటమిని గెలిపించాలని అన్నారు. పి గన్నవరం నియోజకవర్గం జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణను , అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా , ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కొత్తపేట డి.ఎస్.పి కెవి రమణ, సీఐ డి ప్రశాంత్ కుమార్, అంబాజీపేట ఎస్సై కే చిరంజీవి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మీరు నా బద్ద శత్రువుతో వెళ్తూ..

## నన్నూ రమ్మంటే ఎలా?..

(మొదటిపేజీ తరువాయి)

పవన్ ఎందుకు ప్రశ్నించలేకపోయారని అన్నారు. తనకు బద్ధ శత్రువైన చంద్రబాబుతో మీరు వెళ్తూ... తనను కూడా రమ్మంటే ఎలాగని ప్రశ్నించారు. చంద్రబాబు గ్రాఫ్ పూర్తిగా పడిపోయిన సమయంలో... పవన్ జైలుకు వెళ్లి మద్దతు తెలపడంతో చంద్రబాబు గ్రాఫ్ మళ్లీ పెరిగిందని చెప్పారు. ఈ క్రమంలోనే 80 సీట్లు తీసుకోవాలని, పవర్ షేరింగ్ అడగాలని తాను సూచించానని తెలిపారు. కాపు యువత జీవితాలతో ఆడుకోవద్దని పవన్ కు ముద్రగడ సూచించారు. ప్రజాసేవ అనే మాట కూడా పవన్ నోటి నుంచి రాదని చెప్పారు. ఇన్ని సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలను ఆదుకున్న జగన్ లాంటి ముఖ్యమంత్రి దేశంలో మరొకరు లేరని కొనియాడారు. జగన్ మరోసారి సీఎం కావడం ఖాయమని చెప్పారు.

## ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసిన సీబీఐ

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జైల్లో ఉన్న తనను ఎలా అరెస్ట్ చేసిందంటూ అందులో పేర్కొన్నారు. ఈ మేరకు కవిత తరఫున న్యాయవాది మోహిత్ రావు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసరంగా విచారణ జరపాలని ఆయన కోర్టును కోరారు.

#### రిలీఫ్ ఇవ్వలేనన్న డ్యూటీ జడ్జి

ఈరోజు రంజాన్ కావడంతో డ్యూటీ జడ్జి మనోజ్ కుమార్ ఉన్నారు. కవిత తరఫున రాణా, మోహిత్ రావులు వాదనలు వినిపించారు. అయితే ఈ కేసు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని జడ్జి మనోజ్ కుమార్ పేర్కొన్నారు. తన ముందు ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించిన విచారణ జరగలేదని తెలిపారు. కాబట్టి ఇందులో తాను ఎలాంటి రిలీఫ్ ఇవ్వలేనని స్పష్టం చేశారు. రేపు ఉదయం పది గంటలకు రెగ్యులర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని సూచించారు.కాగా, కవితను గత నెల 15న ఈడీ హైదరాబాద్‌లోని ఆమె నివాసం నుంచి అరెస్ట్ చేశారు. ఢిల్లీ మద్యం కేసులో ఆమెను ఈడీ పది రోజుల పాటు విచారించింది. ఆ తర్వాత ఆమె తీహార్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇలాంటి సమయంలో సీబీఐ ఆమెను తమ కస్టడీలోకి తీసుకుంది.

## పిఠాపురంలో పవన్ కల్యాణ్‌దే విజయం : హైపర్ ఆది

(మొదటిపేజీ తరువాయి)

నియమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, హైపర్ ఆది నేడు పిఠాపురం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు అయిపోయే వరకు ఇక్కడే ఉంటామని, జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేసే 21 నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తామని వెల్లడించారు. షఉటింగులన్నీ ముందే పూర్తి చేసుకుని వచ్చామని తెలిపారు. పిఠాపురంలో ఇప్పటికే పవన్ కల్యాణ్ కోసం నాగబాబు ప్రచారం చేస్తున్నారని, ఇవాళ ఆయనతో పాటు తాము కూడా ప్రచారంలో పాల్గొంటున్నామని హైపర్ ఆది వెల్లడించారు. తాము ఏ ఇంటికి వెళ్లినా అపూర్వ స్పందన వస్తోందని, తాము అడగకముందే, పవన్ కల్యాణ్ కే ఓటేస్తామని వారే చెబుతున్నారని వివరించారు. పిఠాపురంలో పవన్ కల్యాణ్ కు లక్షకు పైగా మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూన్ 4న ఆ రిజల్ట్ అందరూ చూడబోతున్నారని హైపర్ ఆది స్పష్టం చేశారు.

## అంగరంగ వైభవంగా జరిగిన శ్రీశ్రీ చింతాలమ్మ అమ్మవారి జాతర



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో అంగరంగ వైభవంగా పనుల పండుగగా శ్రీశ్రీశ్రీ చింతాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. ఈ మహోత్సవం కార్యక్రమంలో జనసేన పార్టీ నా సేవ కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జనసేన పార్టీ యువజన నాయకులు తోట పవన్ కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జనసేన- తెలుగుదేశం-బీజేపీ పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు..

## జనసేన పార్టీలోకి భారీ చేరికలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం, సీతానగరం గ్రామంలో 2019లో వైయస్సార్ సిపి పార్టీ గెలుపులో ముఖ్య పాత్ర వహించిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు కోట రాజా ఆధ్వర్యంలో 100 మంది జనసేన పార్టీలో చేరారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్దాంతాలు నచ్చి, రాజానగరం నియోజకవర్గంలో జనసేన, తెలుగుదేశం ,బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ చేస్తున్న సేవ కార్యక్రమాలు, నిత్యం ప్రజా క్షేమం కోసం పాటుపడే తత్వం నచ్చి వారి సతీమణి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి రాజానగరం నియోజకవర్గం యువజన నాయకులు తోట పవన్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగిందని తెలియజేసారు. వీరందరికీ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగిందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## టిడిపిలోకి వైసీపీ నేత కుప్పాల



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం భూపయ్య అగ్రహారానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, వైసీపీ నేత కుప్పాల సత్తిబాబు వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. చంద్రబాబు విజన్, పవన్ కళ్యాణ్ కార్యదీక్షను చూసి పార్టీలో జాయిన్ అవుతున్నానని సత్తిబాబు తెలిపారు.

## అల్లా దీవెనలు అందరిపైనా ఉండాలి..

-ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ భరత్
-పలు మసీదులలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ఎంపీ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** పవిత్ర రంజాన్ మాస సందర్భంగా కఠోర ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదర సోదరీమణులకు రాజమండ్రి ఎంపీ, సిటీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ 'ఈద్ ముబారక్' తెలిపారు. గురువారం ఉదయం నగరంలోని పలు మసీదులలో నిర్వహించిన రంజాన్ పర్వదిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ఎంపీ భరత్ పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్-ఉల్-ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని వేడుకలలో వారితో కలిసి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేసి అల్లా కరుణా కటాక్షాలు పొందిన ముస్లిం సోదరుల భక్తి అపారమైనదని అన్నారు. లేనివాడి ఆకలి దప్పికలకు ఎంత విలువ ఉటుందో స్వయంగా తెలుసుకునేందుకే ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేసి, సామాన్య జనుల బాధలను స్వయంగా తెలుసుకుంటారని అన్నారు. ఈ ఉపవాస దీక్షల ద్వారా ఒక వైపు అల్లా కరుణకు చేరువ అవడంతో పాటు, మరోవైపు తోటివారు కష్టాలలో ఉంటే ఆదుకునే మనస్తత్వం, దయ, ప్రేమ, త్యాగం ఇవన్నీ అలవడతాయని అన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే సేవాతత్పరత ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. నగరంలో ముస్లింలకు షాదీ ఖానా నిమిత్తం పాత కబేళా వద్ద 1500 గజాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని, ఒక సంవత్సరం- సంవత్సరన్నర కాల వ్యవధిలో అద్భుతమైన షాదీ ఖానా నిర్మాణం పూర్తి కాబోతోందని అన్నారు. అలాగే ఈద్గా కూడా రెండు ఎకరాలలో నిర్మించాలని భావిస్తున్నట్టు తెలిపారు. అల్లా దయతో నేను రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే కాగానే ఈద్గా నిర్మాణానికి శ్రీకారం చుడతానని ఎంపీ భరత్ చెప్పారు. రంజాన్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు, ఖురాన్ పఠనం నా మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని, ప్రశాంతతను కలుగజేశాయని అన్నారు. ఈ కార్యక్రమాలకు తనను ఆహ్వానించిన ముస్లిం సోదర సోదరీమణులకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు అడపా శ్రీహరి, పాలిక శ్రీను, ఆజ్జరపు వాసు, హబీబ్లా ఖాన్,కరిముల్లా ఖాన్, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు అరిఫుల్ల ఖాన్, ఎస్కే సుభాని,నందం స్వామి,పాల వేంకటేశ్వర రావు,మదీనా భాష,గడ్డి శ్రీను,పంపన శ్రీను, ముప్పన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అడిగే హక్కు టీడీపీకి లేదు..

- టీడీపీ దుష్ప్రచారం - నిందారోపణలు చేస్తే.. నడిరోడ్డుపైనే నిలదీస్తాం
- రాజమండ్రిని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసిన వైసీపీదే ఘన విజయం
- మేమంతా సిద్ధం సభలో వైసీపీ నేతలు, కార్యకర్తలు ముక్త కంఠంతో ప్రకటన
- సుశిక్షితులైన సైనికుల మాదిరిగా వైసీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తాం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** అభివృద్ధి అంటే భరత్..భరత్ అంటే అభివృద్ధి అని, రాజమండ్రి నగరంలో ఓటు అడిగే హక్కు ఒక్క భరత్ కే ఉందని, టీడీపీకి లేనే లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ముక్త కంఠంతో స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని సెంట్రల్ జైల్ రోడ్డు హొటల్ మంజీర కన్వెన్షన్ హాల్ లో సిటీ వైఎస్సార్ సీపీ నిర్వహించిన 'మేమంతా సిద్ధం' కార్యక్రమంలో ఆ పార్టీ ప్రముఖులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు, వార్డు ఇన్చార్జులు, పార్టీలోని వివిధ విభాగాల బాధ్యులు విశేషంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్, రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ పిల్లి సుభాస్ చంద్రబోస్, తోట త్రిమూర్తులు, రాష్ట్ర బీసీ జేఏసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, పార్టీ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి విచ్చేశారు. సభలో వైసీపీ నేతలు, కార్యకర్తలు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో వైసీపీ విజయం ఖాయమని, గెలుపు కోసం కాదు..అత్యధిక మెజారిటీ కోసమే కష్టపడాలన్నారు. రాజమండ్రి నగరం ఎంపీ భరత్ వల్లే సర్వాంగ సుందరంగా తయారైందని, ప్రతిపక్ష నేతలే ఈ విషయాన్ని అంగీకరించి భరతన్నను అభినందించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అందుకే ప్రజల వద్దకు వెళ్ళి ధైర్యంగా ఓటు అడిగే హక్కు మన వైసీపీకే ఉందన్నారు. గతంలో ఇక్కడ ఒకే కుటుంబం నుండి మేయర్‌గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా 16 సంవత్సరాల పాటు రాజకీయ పదవులు పొంది రాజమండ్రి నగరానికి ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. రాజమండ్రి నగర ప్రతిష్ఠ మసక బారేటట్లు చేశారన్నారు. దశాబ్దన్నర కాలం అభివృద్ధిని



కుంటుపరిచి రాజమండ్రి నగరాన్ని భ్రష్టుపట్టించారని ధ్వజమెత్తారు. 2014లో టీడీపీ ఎంపీగా మురళీమోహన్, 2019లో సిటీ ఎమ్మెల్యేగా ఆదిరెడ్డి భవానీ నగరానికి చేసిన ఒక్క మంచిపని కూడా లేదన్నారు. ఇప్పుడు మళ్ళా ఎమ్మెల్యే భవానీ భర్త నగరాన్ని ఊడబొడిచేస్తానని.. ఓటు వేయమని ప్రజల వద్దకు వచ్చి కాళ్ళావేళ్ళా పడుతున్నాడని అన్నారు. అసలు ఆయన భార్య, ఎమ్మెల్యే భవానీ ప్రజలకు గత మూడు సంవత్సరాల నుంచి కనబడకుండా ఎందుకు, ఎక్కడ దాచిపెట్టారో చెప్పాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఆమె ప్రజలకు, నగరానికీ ఏదో మంచి చేస్తారని ప్రజా ప్రతినిధిగా ఎన్నుకుంటే గెలిచిన తరువాత ఒక్కసారి కూడా కనబడకుండా రాజకీయ పదవిని అనుభవించారని, ఇది నయవంచన కాదా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో ప్రజలంతా అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపితే ప్రాణాలను కూడా లెక్క చేయకుండా ప్రజల కోసం అహోరాత్రులు శ్రమించింది మన ఎంపీ భరతన్న అన్నారు. ఇంటింటికీ రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు తలుపు తట్టి మరీ అందించారన్నారు. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు, నగర సమస్యలు పరిష్కరించింది ఎంపీ భరతన్న అన్నారు. ఎంపీగా కేంద్రంతో తలపడి రాజమండ్రి నగరాభివృద్ధికి అత్యధిక నిధులు తెచ్చింది మన ఎంపీ భరతన్న అన్నారు. నగరంలో మోరంపూడి జంక్షన్ వద్ద మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతోందంటే ఎంపీ భరత్ వల్లనే అని, కంబాల చెరువు అభివృద్ధి, గ్లో గార్డెన్, ఈట్ స్ట్రీట్, హ్యాపీ స్ట్రీట్, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, దేవీ చౌక్ నుంచి లాలా చెరువు వరకూ ప్రధాన రహదారిని స్మార్ట్ రోడ్డుగా అభివృద్ధి చేసింది ఎంపీ భరతన్నే అన్నారు. విమానాశ్రయం అభివృద్ధి పనులకు రూ.370 కోట్లు, రైల్వే స్టేషనును ఇంటి గ్రేటెడ్ రైల్వే స్టేషను గా అభివృద్ధికి రూ.260 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతి తెచ్చింది ఎంపీ భరతన్న అని చెప్పారు. రాజమండ్రి నగరంలో 40 వేల నిరుపేద కుటుంబాలకు మన ఎంపీ భరత్ ఇళ్ళ స్థలాలిచ్చి ఒక చరిత్ర సృష్టించారని అన్నారు. ఇలా ఎంపీ భరతన్న చేసిన అభివృద్ధి పనులు గురించి ఎన్నో చెప్పుకోవచ్చునని, మరి టీడీపీ నేతలు ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని చెప్పగలరా అని ప్రశ్నించారు. అభివృద్ధి పనులు చేయలేని టీడీపీ నేతలకు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. తమతో టీడీపీ నేతలు ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని, మా సవాల్ ను స్వీకరించే దమ్మూ ధైర్యం టీడీపీ నేతలకు ఉందా అని ప్రశ్నించారు. ఎంపీ భరత్ అభివృద్ధి పనులు ప్రజల కోసం చేయడం లేదని, ప్రతీ పనిలో 25 శాతం కమీషన్ తీసుకుంటున్నారని నిందారోపణలు టీడీపీ ఆదిరెడ్డి వాసు చేశారని, నిరూపచమంటే నీళ్ళు మింగుతున్నాడని కార్యకర్తలు ఎద్దేవా చేశారు. చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచే కాదు..ఊరు విడిచి వెళ్ళిపోతానని మా నాయకుడు భరత్ ప్రతిపక్ష నేతలకు సవాల్ విసిరినా సమాధానం లేదన్నారు. ఆదిరెడ్డి వాసుకు బుకాయింపు, బెదిరింపులు తప్పిస్తే మరింకేమీ చేత కాదన్నారు. ప్రతిపక్షాలు ఎటువంటి ఆరోపణలు చేసినా తాము తీవ్రంగా ప్రతిఘటించడానికి సిద్ధంగా ఉన్నామని, రాజమండ్రి ఎమ్మెల్యేగా మార్గాని భరత్ రామ్ ను గెలిపించే వరకూ అహరహం శ్రమించి సరికొత్త రికార్డు సాధించి, రాజమండ్రి సిటీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గిఫ్ట్ గా ఇస్తామని వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రకటించారు. పార్టీ అంటే తల్లి లాంటిదని, తల్లిని ఎవరు నిందించినా..పల్లెత్తు మాట అన్నా సహించేది లేదని హెచ్చరించారు. మాటకు




మాట జవాబివ్వడానికి సిద్ధమేనని ఈ సందర్భంగా ప్రతిపక్ష నేతలకు అల్టిమేటం జారీ చేశారు. సింగిల్‌గా జగనన్నను ఎదుర్కొనే సత్తా లేక బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి గుంపులు గుంపులుగా వస్తున్నారని..ఇది హీరోయిజమ్ కానే కాదన్నారు. ఎంతమంది ఎలా వచ్చినా నేను సిద్ధం అంటూ జగనన్న సింగిల్‌గా ఎన్నికలలో తలపడుతున్నారే అదీ నాయకుడి లక్షణం, హీరో అంటే రాష్ట్రంలో జగనన్న, రాజమండ్రిలో భరత్ అన్న అంటూ కార్యకర్తలు స్పష్టం చేశారు. ఈ సభలో డీసీసీబీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు, అజ్జరపు వాసు, పాలిక శ్రీనివాస్, నందెపు శ్రీనివాస్, బర్రే కొండబాబు, వాసంశెట్టి గంగాధర్, దాసి వెంకట్రావు, నక్కా శ్రీనగేష్, సప్పా ఆదినారాయణ, బొంతా శ్రీహరి, మాజీ కార్పొరేటర్ ఈతకోట బాపన సుధారాణి, పెంకె సురేష్ కుమార్, జిల్లా వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ అధ్యక్షులు అడ్వకేట్ హాసన్, అడ్వకేట్ రాజు, రాజమండ్రి మహిళా విభాగం అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, సంకిస భవానీ ప్రియ,సుధా మాధురి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## బురిడీ త్రిమూర్తులు జన్మదిన వేడుకలు



**రాజమహేంద్రవరం:** 6వ వార్డ్ ఇంచార్జ్ వైఎస్ఆర్సిపి నాయకులు బురిడీ త్రిమూర్తులు జన్మదిన వేడుకలు ఆరో వార్డు ప్రజల సమక్షంలో నిర్వహించారు. ఉదయం స్థానిక మంజీరా ఫంక్షన్ హాల్ లో వైఎస్ఆర్సిపి మేమంతా సిద్ధం సభలో బురిడీ త్రిమూర్తులు జన్మదిన వేడుకలు ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు,రూడా చైర్పర్సన్ రౌతు సూర్యప్రకాష్ రావు, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు,నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, నాయకులు,వైఎస్ఆర్సీపీ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రముఖుల సమక్షంలో కేకును కట్ చేసి ఆయనకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయంత్రం సిమెంటరీ పేట వార్డ్ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి చిన్నారులకు అందించారు. పుష్కర్ ఘాట్ ప్రాంతంలో పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ వార్డు ప్రజలు నాపై చూపిన ప్రేమకు వారికి ఎల్లప్పుడూ కృతజ్ఞతలుగా ఉంటానని, వార్డు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి సేవ చేసుకుంటూ ఉంటానని,నా జన్మదిన వేడుకలు నిర్వహించిన అభిమానులకు, స్నేహితులకు వార్డు ప్రజలకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోదరుడు చిన్ని,మహంతి శ్రీను, రాఘవ,కేశవ,బాలు,గాదాపు నాని ఇసుకపల్లి అన్నపూర్ణ దేవి, తడాల నాగలక్ష్మి, బి రూప,ఆరో వార్డ్ ఎస్సీ నాయకులు,మహిళలు, యువత,భార్గవ ఫ్రెండ్స్ సర్కిల్,వైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాపులను అన్ని విధాలా ఆదుకుంటా...

- మనీషా ఫంక్షన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** తూర్పు కాపుల సంక్షేమానికి, వారి జీవన ప్రమాణాల పెంపునకు అన్ని విధాలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ హామీ ఇచ్చారు. గురువారం రాజమండ్రి రూరల్ కొంతమూరు మనీషా ఫంక్షన్ హాలులో నిర్వహించిన తూర్పు కాపుల ఆత్మీయ సమావేశానికి రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ భరత్, చోడవరం సిటింగ్ ఎమ్మెల్యే, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ హాజరయ్యారు. సభలో ఎంపీ భరత్ మాట్లాడుతూ వలస కార్మికులు, తూర్పు కాపుల సమిష్టి జీవన విధానం, ఐక్యత ఎంతోమంది శ్రామికులకు స్ఫూర్తిని ఇస్తుందన్నారు. తమ శక్తిని, సామాజిక బలాన్ని నమ్ముకుని ఆత్మ విశ్వాసంతో జీవన యానం సాగిస్తున్న తూర్పు కాపులకు అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తూర్పు కాపులకు నగరంలో ఒక కమ్యూనిటీ హాలు ఉందని, మరొకటి క్వారీ మార్కెట్ ఏరియాలో స్థలం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎంపీ నిధులు, రుడా నిధులు కూడా శాంక్షన్ చేసినట్టు ఈ సందర్భంగా ఎంపీ భరత్ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా తూర్పు కాపుల సామాజిక ఉన్నతి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, వ్యాపార పరంగా అన్ని విధాల ముందుకు సాగేందుకు మీ ఇంటి పెద్ద కొడుకు మాదిరిగా సహకరిస్తానని ఎంపీ భరత్ మాటిచ్చారు. రాష్ట్రంలో మళ్ళా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సంక్షేమమైనా, అభివృద్ధి అయినా కొనసాగుతుందని అన్నారు. మరే పార్టీ అధికారంలోకి వచ్చినా సంక్షేమ పథకాలు ఏ మాత్రం కొనసాగవని, జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే లబ్ధి అందుతుందని అన్నారు. అది కూడా లంచమిస్తేనే మంజూరు అవుతుందని చెప్పారు. జగనన్న పాలనలో ఎక్కడా రాజీ పడకుండా లబ్ధిదారుల ఎంపిక కుల, మత, పార్టీ, వర్గ రహితంగా 'పేదరికమే' అర్హతగా ఎంపిక చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో మాదిరిగా ఆ పార్టీ వారికే కాకుండా టీడీపీ, జనసేన, బీజేపీ..ఇలా అన్ని పార్టీల శ్రేణులకు పేదరికమే అర్హతగా లబ్ధిదారులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందిస్తున్నది ఒక్క వైసీపీ ప్రభుత్వమే అన్నారు. అదే మాదిరిగా తూర్పు కాపులకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే తప్పక పరిష్కరిస్తా, ఇదే నా మాట.. హామీ అని ఎంపీ భరత్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నేత మజ్జి అప్పారావు, దండా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు కోరుకొండ ఘనంగా నిర్వహించారు. గురువారం కోరుకొండ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన సేవను కొనియాడుతూ ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు తాడి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, బొరుసు బద్రి, పసుపులేటి బుల్లియ్య నాయుడు, వాక నరసింహారావు, గొల్లపల్లి ప్రవీణ్, డీలర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి..

- ఉన్నత విద్యతోనే చైతన్యం
- ఏటా అంబేద్కర్, పూలే వేడుకలను ప్రభుత్వాలు నిర్వహించాలి
- జ్యోతిరావు పూలే జయంతోత్సవ సభలో ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** మూలవాసులు ఉన్నత చదువుల ద్వారా చైతన్యం పొందినప్పుడే మహాత్మా జ్యోతిరావు పూలే ఆత్మకు శాంతి, ఆయనకు నిజమైన నివాళులర్పించినట్లని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. గురువారం నగరంలోని గోదావరి గట్టు విద్యుత్ కార్యాలయం సమీపంలో గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద 197వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీ భరత్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ ఆధునిక సమాజ విప్లవ ఉద్యమ పితామహుడు, దేశంలో వర్ణ కుల వ్యవస్థ ఉద్యమానికి ఆద్యుడు జ్యోతిరావు పూలే పోరాటాలు, త్యాగాల ఫలితంగా నేడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అనేక హక్కులను పొందగలుగుతున్నారని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు గురువు జ్యోతిరావు పూలే అని, పూలే ఆశయ సాధన దిశగా అంబేద్కర్ నడవడం వల్లే మూలవాసీలు సమాజంలో ఉన్నతులుగా ప్రతిభావంతులుగా గుర్తింపు పొందగలుగుతున్నారని అన్నారు. అటువంటి మహాత్ములను దేవుని మాదిరిగా కృతజ్ఞతా భావంతో గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు పైబడినా నేటికీ కుల వివక్ష పూర్తిగా సమసిపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతి దురహంకారంతో పెద్ద పెద్ద నేతలు మాట్లాడే మాటలు మూలవాసీల మనోభావాలను గాయపరిచే విధంగా ఉంటున్నాయని అన్నారు. దేశంలో ఉన్న 80 శాతం మూలవాసీలు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు) చైతన్య దిశగా నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 11న జ్యోతిరావు పూలే జయంతి నుంచి ఏప్రిల్ 14 అంబేద్కర్ (గురు శిష్యుల) జయంతి ఈ నాలుగు రోజులూ ఒక పండుగ వాతావరణం వచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదించనున్నట్టు తెలిపారు. రాజమండ్రి గోదావరి గట్టుపై గల జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎదురుగా పూలే అంబేద్కర్ భవన్ మూలవాసీల జీవితాల్లో వెలుగులు నింపే చక్కని వేదిక కాబోతోందని అన్నారు. గ్రూప్స్, సివిల్స్ కు ప్రిపేర్ అయ్యే పేద విద్యార్థులకు ఈ భవనం దిశా నిర్దేశం చేయగలదనే ఆకాంక్షను ఎంపీ భరత్ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నయనాల కృష్ణారావు, నక్కా శ్రీనగేష్ తదితరులు పాల్గొని జ్యోతిరావు పూలే కు నివాళులర్పిస్తూ ప్రసంగించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం 12 ఏప్రిల్ 2024

04

www.viswamvoice.com


## జనసేన , తెదేపా, బిజెపి కూటమి

# అభ్యర్థులను గెలిపించండి

**ప్రజా పాలన - సంక్షేమ ప్రభుత్వమే కూటమి ధ్యేయం పవన్, చంద్రబాబు పిలుపు**



**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )**

జనసేన , తెదేపా, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంయుక్తంగా పేర్కొన్నారు. పి. గన్నవరం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి సత్యనారాయణను, అమలాపురం ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ నీ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూటమి అభ్యర్థులను అఖండ భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఒక్క ఓటు చాన్స్ తో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అరాచక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా , అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నరు . గురువారం తెలుగుదేశం , జనసేన, బిజెపి కూటమి తరపున సార్వత్రిక ఎన్నికలలో భాగంగా అంబాజీపేటలో హెూటల్ గణపతి ఎదురుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు అధిక సంఖ్యలో తెదేపా, జనసేన, బిజెపి నాయకులు నాయకులు పాల్గొన్నారు. తొలుత అంబాజీపేట జడ్పీ హైస్కూల్లో చంద్రబాబు నాయుడుకి, పవన్ కళ్యాణ్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ , నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని సంయుక్తంగా పేర్కొన్నారు. దళిత ప్రభుత్వ పథకాలు రద్దు చేశారని అన్నారు. కుటమి అధికారంలోకి రాగానే దళిత ప్రభుత్వ పథకాలను తిరిగి ప్రవేశపెడతామని అన్నారు. అందాల సీమ కోనసీమలో మంచినీళ్ల అడిగితే కొబ్బరినీళ్లు ఇచ్చే మనసు మీది అని అన్నారు. పచ్చని కోనసీమలో ఇంటర్ నెట్ ఆపేసి... ప్రజల మధ్య చిచ్చు పెట్టే చలి కాసుకున్న వ్యక్తి జగన్ అని అన్నారు. అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డిఎస్సిపైనే అని తెలిపారు. 2014 లో పోటీ చేయకుండా ఎన్డీఏ కి సహకరించిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు. మూడు జెండాలు వేరు..కానీ. మూడు పార్టీ లు అజెండా ఒకటే అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ , మెగా డీఎస్సీ, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని యువతకు భరోసాని ఇచ్చారు. వాలంటీర్లు పదివేల రూపాయలు గౌరవ వేతనాన్ని ఇస్తామని అన్నారు. పెన్షన్ 4000 రూపాయలు చేస్తామని అన్నారు . సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. కొండేటి చిట్టిబాబుకి ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేనిది అని అన్నారు. కాపుల్లో కూడా ఇక్కడ పేదరికం ఉంది...వారికి కోసం సంవత్సరానికి వెయ్యి కోట్లు ఖర్చు పెట్టిన పార్టీ తెలుగుదేశం అని పేర్కొన్నారు.

పి. గన్నవరం నియోజకవర్గంలో అప్పనపల్లి , ఊడిమూడి లంక ప్రతి సంవత్సరం గోదావరి వచ్చి మునిగిపోతుందని కుటమి అధికారంలోనికి రాగానే రహదారులు బ్రిడ్జిలు నిర్మిస్తామని అన్నారు . గోదావరి పరివాహక ప్రాంతాల వద్ద వరద ప్రాంతాల్లో రివిట్ మెంట్లు, కాజ్ వేలు నిర్మించే బాధ్యత కుటమిది అని తెలిపారు. కోనసీమలో కొబ్బరికి మద్దతు ధర కొనుగోలు చేస్తామని అన్నారు. దళితులకు వైసీపీ ప్రభుత్వంలో భద్రత లేదని అన్నారు ఎమ్మెల్సీ అనంతబాబు తన సొంత డ్రైవర్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసినప్పటికీ ఇప్పటివరకు బాధిత కుటుంబానికి న్యాయం చేకూర్చలేదని అన్నారు. స్వర్గీయ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి కోనసీమను ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ఆయన బ్రతికి ఉంటే నేటికీ రైలు సదుపాయం కూడా వచ్చేదని అన్నారు . కుటమి అధికారుల్లోనికి రాగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమల జిల్లాలో రైలు పరుగులు పెడుతుందని అన్నారు, కోనసీమను ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కోనసీమలో డొక్కా సీతమ్మ పుట్టిన గడ్డ అని అన్నారు కోనసీమలో ప్రేమ, ఆప్యాయతలకు నిలయం అని అన్నారు. ఎవరింటికైనా వెళ్లి నీళ్లు అడిగితే కొబ్బరి నీళ్లు ఇస్తారని తెలిపారు. అలాంటిది వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతులను పట్టించుకోవడంలేదని అన్నారు. కోనసీమలో గంగ బొండాలకు పెట్టింది పేరు అని అన్నారు. అలాంటిది ఒక గంగా బొండం చెట్టు కూడా లేదని అన్నారు. అంబాజీపేటలో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉన్నప్పటికీ కోకోనట్ బోర్డు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని అన్నారు . కూటమి ఏర్పడగానే కోకోనట్ బోర్డు ఏర్పాటు చేస్తామని అన్నారు. కొబ్బరి మొక్కలు వైసీపీ నాయకులకు మాత్రమే తరలిపోతున్నాయని రైతులకు అందడం లేదని అన్నారు. త్రివేణి సంగమం లాగా కూటమిలో బిజెపి, తెదేపా, జనసేన ఈ మూడు పార్టీలు కలిపితేనే కూటమి అయిందని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కూటమిని గెలిపించాలని అన్నారు. పి గన్నవరం నియోజకవర్గం జనసేన అభ్యర్థి గడ్డి సత్యనారాయణను , అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా , ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కొత్తపేట డి.ఎస్.పి కెవి రమణ, సీఐ డి ప్రశాంత్ కుమార్, అంబాజీపేట ఎస్సై కే చిరంజీవి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# సంపూర్ణ పారిశుధ్యం నిరంతర యజ్ఞం....!

- స్వచ్ఛ నిధులను నిలిపేసిన కేంద్ర ప్రభుత్వం
- స్థానికంగా లభించని పారిశుధ్య కార్మికులు
- రూ. పదివేలైనా కాంట్రాక్టు కుదరని కార్మికులు
- 15,000 జనాబాకు ముగ్గురే కార్మికులు
- ప్రతీ 1,000 మంది ప్రజకు ఓ కార్మికుడు అసాధ్యం
- పొరుగూరి కార్మికులు లభిస్తేనే పారిశుధ్యం
- పంచాయతీల్లో నిధులు అంతంత మాత్రమే
- నానాటికీ ప్రజల్లో కొరవడుతోన్న సహకారం
- ప్రజల నుంచి వసూలు కాని చెత్త సేకరణ పన్ను
- సంపూర్ణ పారిశుధ్య నిర్వహణ పెను సవాలే





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

స్వచ్ఛ్ భారత్ అభియాన్ (స్వచ్ఛ్ భారత్ మిషన్, క్లీన్ ఇండియా మిషన్) పథకం భారతదేశంలోని నగరాలు, చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల వీధులు, రోడ్లు, మురుగు కాల్వలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను శుభ్రపరచడానికి ఉద్దేశించిన పథకం. ఈ పథకంలో దేశంలోని ప్రతీ పంచాయతీకీ ఒక్కో పారిపుధ్య కార్మికునికీ ఒక్కో నెలకు రూ. 6,000 చొప్పున కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసేది. మొదట్లో బాగానే ఉన్నప్పటికీ ఈ నెలసరి జీతం సరిపోవడం లేదంటూ పారిశుధ్య కార్మికులు గగ్గోలు పెట్టడంతో పంచాయితీల విజ్ఞప్తి మేరకు వారి కనీస నెలసరి వేతనాన్ని రూ. 10,000 లకు పెంచుకోడానికి కేంద్రం అనుమతి ఇచ్చింది. తాము ఇచ్చే రూ. 6,000 లకు అదనంగా మిగతా రూ. 4,000లను పంచాయతీ ఆదాయ వనరుల నుంచి పంచాయతీలే భరించాలని నిర్దేశించింది. తర్వాత కాలంలో ఆ రూ. 6,000 లను కూడా ఏడాది కాలంగా కేంద్ర ప్రభుత్వం ఆపేసింది. దీంతో గ్రామాల సంపూర్ణ పారిశుధ్య నిర్వహణా నిధులను ఇక పంచాయతీలే సమకూర్చు కోవాలసిన అనివార్య పరిస్థితులు నెలకొన్నాయి.

1 నవంబర్ 2021న జగనన్న స్వచ్ఛ సంకల్పం పేరుతో క్లీన్ ఆంధ్రప్రదేశ్ (ఎపి క్లాప్) కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో భాగంగా చెత్త సేకరించే ప్రభుత్వ బాధ్యతలో ప్రజా భాగస్వామ్యం ఉంటేనే వీధుల్లో చెత్త వేయకుండా భాద్యతగా ఉంటారని భావిస్తూ చెత్త సేకరణకు ప్రభుత్వానికి అవుతున్న ఖర్చును ప్రతీ కుటుంబ నుంచి వారానికి ఒక్క రూపాయి చొప్పున చెత్త సేకరణ పన్ను వసూలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే పన్ను వసూలు కాకపోడంతోపాటే ప్రజల నుంచి నిరసన వ్యక్తమైంది. చివరకు ఈ పథకంపై ప్రభుత్వం పట్టించుకోవడం మానేసింది. ఈ నేపథ్యంలో సామాజిక బాధ్యతను విస్మరించిన కొందరు ప్రజలు ఇండ్ల, దుకాణాల, కార్యాలయాల, కారా?నాల చెత్తను వీధుల్లో, కూడళ్ళలో, నడి రోడ్లపై, మురుగు, సాగునీటి కాల్వల్లోనూ విచ్చలవిడిగా కుమ్మరిస్తున్నారు. ఇది నేటి ఆధునిక కాలంలోనూ ఓ ఆటవిక నాగరికతగా మారిపోయింది. మరో పక్క చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిధులు, విధులూ లేక హాయిగా బొజ్జున్నాయి. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో సంపూర్ణ పారిశుధ్యం నిర్వహణ నిరంతరం ఓ యజ్ఞంలా కొనసాగాల్సి ఉండగా వాస్తవంగా క్రియా రూపం లోనికి వచ్చేసరికి అనేక అవాంతరాలు, పెను సవాళ్ళు ఎదురు అవుతున్నాయి.

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం శంఖవరం పంచాయతీలో సంపూర్ణ పారిశుధ్యం నిర్వహణలో వాస్తవ సమస్యలు అనేకం ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామ మొత్తం జనాభా 11,039 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 5,444 మంది, స్త్రీలు 5,595 మంది ఉన్నారు. మొత్తం గృహాల సంఖ్య 3,138. మొత్తం ఓటర్ల సంఖ 7,300. ఈ 13 సంవత్సరాల్లో పెరిగిన జనాభాతో కలుపుకుంటే గ్రామ జనాభా రమారమీగా 15,000 ఉండొచ్చని ఓ అనధికార అంచనా. ఈ లెక్కన ఈ పంచాయతీలో ప్రతీ 1,000 మంది జనాభాకు ఒకరు చొప్పున మొత్తం 15 మంది పారిశుధ్య కార్మికులు ఉండాలి. కానీ వాస్తవానికి ఉన్నది ముగ్గురే. ఒకప్పుడు ఈ పంచాయతీ పరిధిలో స్వతహాగా ఉన్న పారిశుధ్య కార్మికుల బృందం జీతాలు చాలక, మరణించిన వారుగాక, మిగతా వారు బ్రతుకు తెరువుకు అన్య మార్గాలను వెతుక్కున్నారు. చివరకు ముగ్గురే మిగిలారు. వీరు గ్రామంలో ఓ ఒక్క మూలకూ చాలని పరిస్థితి. దీంతో ప్రత్తిపాడు మండలం ధర్మవరం, ప్రత్తిపాడు గ్రామాల నుంచి పారిశుధ్య కార్మికులను రూ. 10,000 జీతానికి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి. వీరు కూడా వారికి వీలు కుదిరిన రోజులు, సమయాల్లోనే వస్తారు. పైగా వారి సొంత అవసరాలకు అనుకూల సమయంలో తిరిగివెళ్ళి పోతుంటారు. వీర్ని బ్రతిమాలి పని చేయించుకోడమే తప్ప ఏమీ అనలేని పరిస్థితి.

ఇటువంటి పరిస్థితుల్లో ఒక్కో రోజు, ఒక్కో వారం పంచాయతీ సంపూర్ణ పారిశుధ్యం అనివార్యంగా పడకేస్తోంది. ఇలానే కొత్త అమావాస్య తీర్థం, ఉగాది పండుగలు, పొరుగూరు పారిశుధ్య కార్మికుల కుటుంబంలో ఒకరి మరణం కారణంగా పారిశుధ్య కార్మికులు విధులకు హాజరు కాలేదు. దీంతో గ్రామంలోని నాలుగైదు ప్రధాన కూడళ్ళలో చెత్త బాగా పేరుకు పోయింది. దీంతో కొందరు పారిశుధ్య నిర్వహణ లోపాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వేలెత్తి చూపుతూ విమర్శించారు. వెనువెంటనే పంచాయతీ సరిదిద్దుకునే ప్రయత్నాలు ఆరంభించింది. ధర్మవరం నుంచి పది మంది పారిశుధ్య కార్మికులను గురువారం సెలవు దినం అయినప్పటికీ తీసుకు వచ్చి సంపూర్ణ పారిశుధ్య నిర్వహణ పనులను యధావిధిగా చేయిస్తోంది. శుక్రవారం కూడా గ్రామ సంపూర్ణ పారిశుధ్యం నిర్వహణపై సదరు పంచాయతీ పూర్తి సమయాన్ని, దృష్టిని కేంద్రీకరించ నున్నది.





## కలక్టరేట్లో ఏర్పాటు చేసిన సమీకృత కమాండ్ కంట్రోల్ కేంద్రం పరిశీలన

**అధికారులు ,సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం**
**స్వీప్ ఫోటో ప్రదర్శన తిలకించిన రామ్ మోహన్ మిశ్రా**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల కమిషన్ రూపొందించిన మార్గదర్శకాలు మేరకు వివిధ విభాగాల్లో నిర్వహిస్తున్న పనితీరు, రికార్డుల నిర్వహణ పట్ల రాష్ట్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా పర్యటన లో భాగంగా రాష్ట్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా కలక్టరేట్ లో ఎన్నికల నేపధ్యంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత ,ఎస్పి జగదీష్ లతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రామ్ మోహన్ మిశ్రా సువిద, తదితర విభాగాల్లో నిర్వహిస్తున్న రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతికూల వార్తలు, సంఘటనలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన నేపధ్యంలో అధికారులూ చేపడుతున్న కార్యకలాపాలు పై సమగ్ర సమాచారం తెలుసుకోవడం జరిగింది. ఆయా విభాగాల్లో పని చేస్తున్న సిబ్బంది,అధికారులతో మిశ్రా సంభాషించి, ఆయా రికార్డుల నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకుని, వారికీ గల అవగాహన పట్ల సంతృప్తి వ్యక్తం చేసి ప్రోత్సహించడం జరిగింది. సి విజిల్, ఎన్నికల ప్రవర్తన నియమావళి కి సంభందించి తీసుకున్న చర్యల గురించి పరిశీలకులకి కలెక్టర్ మాధవీలత వివరించడం జరిగింది. రెవిన్యూ, పోలీసు, ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవడం జరిగిందనీ తెలియ చేశారు.

తొలుత కలెక్టరేటులో ఏర్పాటు చేసిన సువిధ సెల్ ను పరిశీలించి , నామినేషన్ల నమూనా ఫారం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ రిజిస్టర్ ను పరిశీలించారు. వివిధ అనుమతుల కోసం వచ్చిన అర్జీలు, వాటి పరిష్కారం వివరాలు తెలుసు కున్నారు. ఏ ఏ అనుమతులు జారీ చేయడం జరుగుతుంది, అందుకు అనుగుణంగా అక్కడ ఏర్పాటు చేసిన నిర్వహణ తీరును పరిశీలించడం జరిగింది. అనంతరం స్వీప్ కార్యక్రమం, ఓటర్ అవేర్నెస్ నేపధ్యంలో తీసుకున్న ఫొటో గ్యాలరీ ని సందర్శించారు. సమీకృత కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన నిర్వహణ తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సి విజిల్., ఎమ్ సి సి., ఎక్సపెండిచర్ సెల్, సువిధ కంట్రోల్ కేంద్రం, జిల్లా స్థాయి ప్రధాన కంట్రోల్ రూం, 1890 425 2540 టోల్ ఫ్రీ, 1950 కాల్ సెంటర్, ఎన్ జి ఎస్పి సెల్, ఫిర్యాదుల పర్యవేక్షణ విభాగం, వెబ్ కాస్టింగ్, జిపిఎస్ ట్రాకింగ్, మీడియా పర్యవేక్షణ విభాగాలను పరిశీలించడం జరిగింది. మీడియా లో ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం, వాటి పరిష్కార తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత సంబందించిన వివరాలను తెలియజేస్తూ ప్రచారం కోసం వాహనాల అనుమతులను 48 గంటల్లో ఇవ్వడం జరుగుతున్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్, ఎమ్ సి ఎం సి , కంప్లైంట్ పై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. మీడియా లో వచ్చే ప్రతికూల వార్తలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులకు సంబందించి వివరాలు, జిల్లా ఎన్నికల అధికారి, సంబంధిత రిటర్నింగ్ అధికారులకు ఎప్పటి కప్పుడు పంపించి వివరణలు తెలుసుకోవడం, ఆ సమాచారం రాజకీయ పార్టీల కు తెలియ చేస్తున్నట్లు తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో వచ్చే కథనాలు, అంశాలపై తీసుకుంటున్న రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా కి సమగ్ర సమాచారం వివరించడం జరిగింది. పేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, మాధ్యమా లలో వచ్చే రాజకీయపరమైన ప్రకటనలు, సంబంధిత అంశాలను పరిశీలించి వాటిని సంబంధిత రిటర్నింగు అధికారులకు పంపడం ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు వివరించారు. వివిధ సందర్భంలో జిల్లా, రాష్ట్ర స్థాయి లో వస్తున్న ఫిర్యాదుల విషయంలో తీసుకున్న చర్యల వివరాలు ప్రతీ బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో అందచేస్తున్నట్లు కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీం లు, ఫ్లైయింగ్ సర్వేలెన్స్ టీం లు క్షేత్రస్థాయిలో పరిశీలనకు సంబంధించి ఆయా వాహనాలకు అమర్చిన జి. పి ఎస్. విధానం ద్వారా ఆయా వాహనాలు ఎక్కడ ఉన్నది, ఆయా నిఘా బృందాల కదలికలను పరిశీలించడం జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ నిర్వహణా తీరు, వెబ్ కాస్టింగ్ వివరాలను కలెక్టర్ వివరించారు. ప్రతి రోజు వివిధ నోడల్ అధికారులు నిర్వర్తించే అంశాలకు సంబంధించిన ఎన్నికల కమిషన్ కు రోజు వారీ నివేదికలు పంపే విభాగాలను , ఆయా రిజిస్టర్ల ను పరిశీలించారు. జిల్లాలో ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లను స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా కు కలెక్టర్ మాధవీలత వివరించారు. ఈ సందర్భంలో ఎస్పి పి .జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కే. దినేష్ కుమార్, అదనపు ఎస్పీ పి. అనీల్ కుమార్, డి ఆర్వో జీ. నరసింహులు ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.



శుక్రవారం 12 ఏప్రిల్ 2024
www.viswamvoice.com
విశ్వం వాయిస్



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్ పి ఎస్ శ్రీధర్

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

పవిత్ర రంజాన్ పర్వదినాన్నిపురస్కరించుకుని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాఎస్ పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు కూడా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ జిల్లాలో రంజాన్ పండుగ సందర్భంగా ముఖ్య ఈద్గా లు అయిన అమలాపురం పెద్ద మసీదు, చిన్న మసీదు జిల్లా వ్యాప్తంగా రంజాన్ మాసం సందర్భంగా ప్రార్థన జరిగే ప్రాంతాల్లో అక్కడ తీసుకోవలసిన జాగ్రత్తలు, భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది కుటుంబ సభ్యులతో ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్ధనలు, కఠిన 'రోజా' ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుందన్నారు.

ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం అంతా నియమనిష్ఠలతో, కఠోరమైన ఉపవాసాలతో, దైవ ప్రార్థనలతో గడిపి, పేద వారికి సాయం చేస్తూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న జిల్లాలోని పోలీస్ శాఖలో విధులు నిర్వహించు ముస్లిం అధికారులు, సిబ్బంది అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న ముస్లీం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సేవా తత్పరితనం, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ పర్వదినం ఘనంగా జరుపుకోవాలని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నానని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ శ్రీధర్ అన్నారు.

# కుటుంబాన్ని సైతం సమాజసేవకు అంకితం చేసిన మహానుభావుడు జ్యోతిభాపూలే

**- జ్యోతిభా పూలే197వ జయంతిలో దాలిపర్తి**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**



బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సామాజిక వర్గాల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి కార్యక్రమం రాజమండ్రి గోదావరి బండ్ దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద విజయవంతంగా జరిగింది.నేటి సమాజంలో బిసి,ఎస్సి, ఎస్టి, మైనార్టీ వర్గాలకు అందుతున్న ఆర్థిక, సామాజిక,రాజకీయ, సమన్యాయానికి మూల పురుషుడు మహాత్మా జ్యోతిబాపూలే అని ఈ సందర్భంగా బి.సి నాయకులు దాలిపర్తి వేమన పేర్కొనడం జరిగింది. నేను, నాది అనే స్వార్థం లేకుండా తన కుటుంబాన్ని సైతం సమాజ సేవకు అంకితం చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబా పూలే అందువలనే ఆ మహాత్ముని ఆదర్శంగా తీసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందనీ, అదేవిధంగా అందరూ సోదర భావంతో ఉంటూ సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా దాలిపర్తి వేమన ప్రసంగించడం జరిగింది.యుటిఎఫ్ సెక్రటరీ రూపస్ రావు,దాసి వెంకట్రావు,మాజీ ఓఎన్జిసి ఏ సత్యనారాయణ,యుటిఎఫ్ టీచర్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కన్నబాబు సతీమణి శ్రీ విద్యా ప్రచారం



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**

ఎమ్మెల్యే కన్నబాబు సతీమణి కురసాల శ్రీ విద్యా గురువారం 49వ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సచివాలయం 1- ఇంచార్జ్ కడియాల చిన్న ఆధ్వర్యంలో ఆమె పలువురు మహిళా నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి తన భర్త కురసాల కన్నబాబు చేసిన అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారానికి వెళ్లిన ఆమెకు స్థానిక మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, ఉభయగోదావరి జిల్లాల మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్, ఏపీ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, ఏపీ స్టేట్ ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్పర్సన్ పెద్దపాటి అమ్మాజీ, మల్లెశ్వరి, రమణాతి మురళి, ఐ శీను, దుర్గ, రమణ, కార్పొరేటర్లు వెంకటలక్ష్మి కృష్ణ, డి.పల్లవి, దాసరి పద్మజ, వి.వాణి, వి.శ్రీలక్ష్మి, నల్లారాణి, ఎన్.భవాని, జి.సూర్య కుమారి, కె.భవాని, ఎ.పార్వతి, పి.వరలక్ష్మి, కె.రంగ బాబు, కొప్పిశెట్టి ఆనంద్, గుత్తుల వీరబాబు, పిల్లి సతీష్, పితాని మల్లిబాబు, చింతల శ్రీనివాసు, గుత్తుల ప్రసాద్, టి. దుర్గాప్రసాద్, టి.విష్ణు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా భరత్ రామ్‌కు నగర ప్రజలు పట్టంకట్టేందుకు సిద్ధం

- రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా భరత్ విజయం ఖాయం..
- ఓట్ల కోసం టీడీపీ 'అభివృద్ధి' పల్లవి అందుకుంది..
- వాసు ఇన్నాళ్లకు నిద్రలేచి..ఏదేదో మాట్లాడుతున్నాడు..
- భరత్ 30 వేలకు పైగా మెజారిటీతో నెగ్గబోతున్నారు..
- రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో నగర వైసీపీ అధ్యక్షుడు అడపా, పాలిక



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

రాజమండ్రి సిటీలో రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతోందని, ఎమ్మెల్యేగా మార్గాని భరత్ రామ్ కు నగర ప్రజలు పట్టం కట్టేందుకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చేశారని వైసీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, రాష్ట్ర శెట్టిబలిజ, గౌడ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నగరంలో బుధవారం నిర్వహించిన 'మేమంతా సిద్ధం' కార్యక్రమం మా అంచనాలకు మించి విజయవంతం అయిందన్నారు. అనుకున్న దానికన్నా రెట్టింపుగా పార్టీ నేతలు, కార్యకర్తలు సమరోత్సాహంతో ఈ కార్యక్రమానికి వచ్చి భరతన్నను ఎమ్మెల్యేగా చూడాలని ఉందని, గెలుపే లక్ష్యంగా అహరహం శ్రమిస్తామని మాటివ్వడం తమలో మరింత ఉత్సాహాన్ని, నూతనోత్తేజాన్ని తీసుకొచ్చిందన్నారు. వర్గ రహితంగా అందరూ వచ్చి 'మేమంతా సిద్ధం' అని చెప్పడంతో టీడీపీ ఆదిరెడ్డి వాసు వెన్నులో వణుకు మామూలుగా రాలేదన్నారు. అందుకే హడావుడిగా ప్రెస్మీట్ పెట్టి టూరిజం, రాజమండ్రి అభివృద్ధి, గోదావరి రివర్ ఫ్రంట్ నిర్మాణం, ఘాట్ల సుందరీకరణ, అనుసంధానం అంటూ ఆదిరెడ్డి వాసు ఇప్పుడే నిద్రలేచి మాట్లాడుతున్నారని, ఈ పనులన్నిటినీ ఎమ్మెల్యే కాగానే చేస్తానని గత రెండు మూడు నెలలపై నుంచీ ఓటర్లను కలిసి ఎంపీ భరత్ వివరిస్తూనే ఉన్నారని అన్నారు. ఇప్పుడు కొత్తగా ఆదిరెడ్డి వాసు డిక్లరేషన్ ప్రకటించడం కాపీ పేస్టు మాదిరిగా ఉందని ఎద్దేవా చేశారు. కాశీ తరహాలో రాజమండ్రి గోదావరి ఘాట్లను అనుసంధానం చేస్తానని, అదే మాదిరిగా గోదావరి బండ్ ను హైదరాబాదు టాంక్ బండ్ కంటే అద్భుతంగా అభివృద్ధి చేస్తానని ఎంపీ భరత్ చెప్పడమే కాదు..ఎప్పుడో రూపకల్పన చేశారన్నారు. ఇక చారిత్రక కట్టడాలు, దేవాలయాలను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వాసు అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. నగరంలో సుప్రసిద్ధ రాళ్ళబండి మ్యూజియం కొత్త భవనం నిర్మిస్తున్న సంగతి వాసుకు తెలియదన్నారు. నగరంలో దేవాలయాల అభివృద్ధి జరిగిన విషయం కూడా తెలియకపోవడం శోచనీయం అన్నారు. వాసు తల్లి మేయర్‌గా, తండ్రి ఎమ్మెల్సీగా, వాసు సతీమణి భవానీ ఎమ్మెల్యేగా 16 సంవత్సరాల పాటు నగరాభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఎంపీ భరత్ కేవలం రెండు మూడు సంవత్సరాలలో 'అభివృద్ధి' అంటే ఏమిటో నగర వాసులకు చేసి చూపించారని అన్నారు. వాసు ఎన్ని అవాకులు చెవాకులు పలికినా నమ్మే స్థితిలో ప్రజలు లేరనే విషయం గ్రహించాలన్నారు. టీడీపీ గ్రాఫ్ నానాటికీ దిగజారుతోందని, వైసీపీ గ్రాఫ్ గణనీయంగా పెరుగుతోందన్నారు. వైసీపీకి మెజారిటీ రోజు రోజుకూ పెరుగుతోందని, అందుకు నిదర్శనమే 'మేమంతా సిద్ధం' కార్యక్రమం విజయవంతమని అన్నారు. ఎమ్మెల్యేగా మీ శ్రీమతి చేయాల్సిన అభివృద్ధి, నగర ప్రజల సమస్యలు ఎంపీ భరత్ పరిష్కరించారని వాసును ఉద్దేశించి అడపా, పాలిక అన్నారు. ఎంపీ భరత్ ఏవైతే అభివృద్ధి పనులు చేస్తామని నగర వాసులకు చెబుతూ వస్తున్నారో వాటినే వాసు చెప్పడం పట్ల ప్రజలు నవ్వుతున్నారని అన్నారు. ఎంపీ భరత్ ఎమ్మెల్యేగా గెలిస్తే నగరంలో 24 గంటలూ మంచినీటి సరఫరా చేస్తానని చెబుతున్నారని, ఇదే విషయాన్ని వాసు మరో రెండు రోజుల్లో డిక్లరేషన్ గా ప్రకటించినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. ఇప్పటికే టూరిజం హబ్ గా తీర్చిదిద్దడంలో భాగమే విమానాశ్రయం, రైల్వే స్టేషను అభివృద్ధి, గోదావరి నదిపై కొత్త వంతెన ప్రతిపాదన, నగరంలో చేపట్టిన సుందరీకరణ, అభివృద్ధి అన్నారు. మరో 32 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఆదిరెడ్డి వాసుకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. ఫలితాలు వచ్చాక తెలంగాణాకు మకాం మార్చేందుకు వాసు సిద్ధంగా ఉన్నాడని అన్నారు. ఇప్పటికే సర్వే నివేదికలలో రాజమండ్రి సిటీ వైసీపీ విజయం ఖాయమనే విషయం టీడీపీ అధిష్టానానికి చేరిందనే విషయం వాసుకు తెలిసే..ప్రజలను మభ్యపరచడానికి రకరకాలుగా డిక్లరేషన్స్ పేరుతో పిల్లి మొగ్గలు వేస్తున్నాడని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా రాజమండ్రి నగరంలోని 150 బూత్ లలో కచ్చితంగా 30-50 వేలకు పైగానే ఎంపీ భరత్ కు మెజారిటీ ఖాయమని అడపా శ్రీహరి జోస్యం చెప్పారు.

# చెల్లుబోయినను గెలిపించుకుందాం..

- రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు తగిన గుర్తింపు ఇచ్చింది వైఎస్ జగనే
- రాజకీయ, నామినేటెడ్ పోస్టుల్లో వైశ్యులకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత
- ఏపీఐఐసీ మాజీ ఛైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ దినపత్రిక:**

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణను ఈ ఎన్నికల్లో గెలిపించుకుని నియోజకవర్గ పరంగా మన ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరించుకునేందుకు బాటలు వేసుకుందామని ఏపీఐఐసీ మాజీ ఛైర్మన్, వైసీపీ రాష్ట్ర సీఎస్‌సీ సభ్యులు శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం సూచించారు. స్థానిక రివర్ బే హెూటల్ ఆహ్వానం ఫంక్షన్ హాలులో గురువారం ఉదయం జరిగిన రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ఆర్యవైశ్యులకు రాజకీయపరంగా తగిన గుర్తింపు లభించిందన్నారు. ఆర్యవైశ్యులను ఎమ్మెల్యేలుగా ఎంపిక చేయడం, మంత్రి పదవినివ్వడం మనకి గర్వకారణమన్నారు. అలాగే ముగ్గురికి నామినేటెడ్ పోస్టుల పరంగా చైర్మన్లుగా అవకాశం ఇచ్చిన ఘనత కూడా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఆర్యవైశ్యులను చిల్లర వ్యక్తులుగా చిత్రీకరిస్తూ ఎంతో కాలంగా ప్రదర్శితమవుతూ వస్తున్న చింతామణి నాటకాన్ని ఈ రాష్ట్రంలోనే ప్రదర్శించకుండా జీఓ జారీ చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆర్యవైశ్యులందరూ ఎంతో గౌరవంగా పూజించుకునే అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతిని అధికారికంగా నిర్వహించాలనే జీఓను కూడా వైఎస్ జగన్ ప్రభుత్వం జారీచేసిందన్నారు. ఆర్యవైశ్యులు నిర్వహించే పలు ధార్మిక సంస్థలను దేవాదాయ శాఖ తన ఆధీనంలోకి తీసుకోగా తిరిగి వాటిని మీరే నిర్వహించుకోండంటూ ఆర్యవైశ్యులకు అనుకూలంగా ప్రభుత్వ ఉత్తర్వులిచ్చిన ధన్యజీవి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అలాగే రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తనకు చిరకాల మిత్రుడన్నారు. రాజకీయాల్లో తామిద్దరం మంచి స్నేహితులుగా కొనసాగేవారమన్నారు.

గతంలో రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి కీ.శే. జక్కంపూడి రామ్మోహనరావు కృషి చేయగా నేడు ఆయన శిష్యుడు చెల్లుబోయిన వేణు ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ఈ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారన్నారు. వేణును గెలిపించుకుంటే నియోజకవర్గ పరంగా ఆర్యవైశ్యులకు ఉన్న చిన్నపాటి సమస్యలను, కోరికలను సాధించుకునేందుకు మనకు వీలవుతుందన్నారు. ఎప్పటిలాగే తాను ఆర్యవైశ్యుల కష్ట సుఖాల్లో భాగస్వామిగా ఉంటానన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు ఏ సమస్యలతో వచ్చినా అక్కున చేర్చుకుని వాటిని పరిష్కరించాలని చెల్లుబోయినకు శివరామ సుబ్రహ్మణ్యం సూచించారు. అనంతరం చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ శివరామసుబ్రహ్మణ్యం సూచనల మేరకు తాను ఆర్యవైశ్యులను తన సొంత కుటుంబ సభ్యుల మాదిరిగా చూసుకుంటానన్నారు. తాను కూడా పూజ్య బాపూజీ బాటలో ప్రతిరోజూ ఆయన చిత్రపటానికి నమస్కరించనిదే బయటకు పోనన్నారు. తనను ఎన్నికల్లో గెలిపిస్తే ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారికంగా వీల్కైనంతమటికి పరిష్కరిస్తానన్నారు. ఆర్యవైశ్యుల కోరికల మేరకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి స్థలాల కేటాయింపులో చిత్తశుద్ధితో వ్యవహరిస్తానన్నారు.

ఆర్యవైశ్యులకు సంబంధించి ఏ అవసరం వచ్చినా తన స్నేహితుడు శివరామ సుబ్రహ్మణ్యం ఆర్డర్ వేస్తే చాలని దానిని తాను శిరసావహించి అమలు చేస్తానని ఆయన సభాముఖంగా హామీ ఇచ్చారు. ఇటీవల శివరామసుబ్రహ్మణ్యంతోపాటు తాను ముఖ్యమంత్రిని కలసిన సమయంలో సీఎం వైఎస్ జగన్ శివరామసుబ్రహ్మణ్యాన్ని భవిష్యత్‌లో ఎమ్మెల్సీగా నియమిస్తానని హామీ ఇచ్చిన సంగతిని సభికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకులు గిరజాల బాబుతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# జగన్ పాలనను అంతమొందిద్దాం- కూటమిని గెలిపిద్దాం- వెంకటలక్ష్మి

**- రాజానగరంలో బత్తుల ఇంటింటా జోరుగా ప్రచారం**

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అంతమొందించి రాష్ట్ర అభివృద్ధి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా నడుస్తున్న ఎన్డీఏ కూటమిని గెలిపించాలని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. రాజానగరం మండలం రాజానగరంలో జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు ఆధ్వర్యంలో బత్తుల వెంకటలక్ష్మి ఇంటింటికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ జోరుగా ప్రసారం సాగించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలన అవినీతి అక్రమాలు దోపిడీలకు అడ్డగా మారిందన్నారు. ఒక ఛాన్స్ అంటూ అధికారం చేపట్టిన జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాల భ్రష్టు పట్టించి, అభివృద్ధిని ఆమడ దూరం తరిమేసారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి, కూటమి తోనే రాష్ట్ర అభివృద్ధి యువత భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు. మన రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టును పూర్తిగా అటకెక్కించి,అవినీతి అక్రమాలు దోపిడీలకు అడ్డాగా మార్చారన్నారు. ఇకనైనా వాస్తవాన్ని గుర్తించి కూటమి విజయానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి చంటిబాబు, చిట్టిప్రోలు పద్దరాజు, నీలపాల అరవరాజు, సంగుల శ్రీను, కొణతం నరసింహారావు, ముత్యం రాజబాబు, కుర్ర శ్రీనివాస్, బిజెపి నాయకులు అడబాల గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిబంధనలు పవన్ కళ్యాణ్ కు మినహాయింపు ఉంటే తెలియపరచాలి

**- మేడా శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

గాజు గ్లాస్ గుర్తు ఫ్రీ సింబల్స్ జాబితాలో ఎన్నికల సంఘం చేర్చినప్పటికి జనసేన పార్టీ ఆ గుర్తు నే ప్రచారం చేసుకోవటం పై ఆంతర్యం ఏమిటి, కేంద్రంలో మోడీ సర్కార్ ఆశీస్సులు ఉండగా జనసేన కు ఏ ఇబ్బంది ఉండదు అనుకుంటున్న పవన్ కళ్యాణ్ ధీమా న్యాయస్థానం ముందు పని చేస్తుందా . ఫ్రీ సింబల్స్ జాబితాలో ఉన్నటువంటి గాజు గ్లాస్ గుర్తును పవన్ కళ్యాణ్ పార్టీ ప్రచారం చేసుకుంటున్నా ఎన్నికల సంఘం నోటీసులు ఇవ్వకపోవటానికి కారణం ఏమిటి . పవన్ కళ్యాణ్ కు గల ధీమా, ఎన్నికల సంఘం మౌనం, మోడీ ఆశీస్సులు ప్రజా స్వామిక ఎన్నికల విధానాన్ని కలుషితం చేయకుండా ఉండగలవా ! ఏ ధీమాతో గాజు గ్లాస్ గుర్తును పవన్ కళ్యాణ్ ప్రచారం చేసుకుంటున్నారో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియాల్సిన అవసరం వుంది . ఎన్నికల నిబంధనలు కేవలం సామాన్యులకేనా ఆమాత్యులకు వర్తించవా !అని ఆంధ్రప్రదేశ్ ప్రజల సందేహం. ఎన్నికలను ఎన్నికల సంఘం నిర్వహిస్తుందో ఆ ముసుగులో మోడీ సర్కార్ నిర్వహిస్తుందో అనే అనుమానాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ఫ్రీ సింబల్ గుర్తు అయిన గాజు గ్లాస్ గుర్తును పవన్ కళ్యాణ్ చేతపుచ్చుకుని ప్రచారం చేసుకుంటున్న వైనం పై ఎన్నికల సంఘం వారు తీసుకునే చట్ట పరమైన చర్యలు ఉంటాయా ! ఉండవా ! ఎన్నికల సంఘం నిబంధనలు, రూల్స్ పవన్ కళ్యాణ్ కు ఏమైనా మినహాయింపు వున్న యెడల ఎన్నికల సంఘాన్ని విశ్వశించి పోటి చేస్తున్న వారికి తెలియపరచగలరు. ఎన్నికల సంఘం మౌనం ప్రజా స్వామ్యాన్ని కాపాడగలదా ! రక్షించ గలదా ! సామాన్యులపైనే కొరడా ఝులిపిస్తాం అనుకుంటే ప్రజా స్వామ్యానికి పెద్ద ప్రమాదమే ! ఎన్నికల సంఘం నిబంధనలు లకు, రూల్స్ కు వ్యతిరేకంగా గాజు గ్లాస్ గుర్తు ప్రచారం సాగిస్తున్న పవన్ కళ్యాణ్ పై ఇప్పటికైనా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాలి.

# అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- సహాయ చర్యలు,త్రాగునీటి సరఫరా,చలి వేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి**

**- రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ. చైత్ర వర్షిణి ప్రకటన**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

వాతావరణ కేంద్రం హెచ్చరికలు నేపథ్యం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఆమేరకు సంభందిత శాఖలు సమన్వయంతో పనిచేసి త్రాగునీటి సరఫరా లో ఎటువంటి ఆటంకాలు లేకుండా తగిన ముందుస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రాజ మహేంద్రవరం డివిజన్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ. చైత్ర వర్షిణి గురువారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓ లు త్రాగునీటి సరఫరా లో ఎటువంటి ఆటంకాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భవనాలు, మాల్స్, దేవాలయాలు,స్కూల్స్,ఇళ్ళు లేని నిరుపేదలకు రాత్రి బస చేసే ప్రదేశాల్లో, తదితర ప్రాంతాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి. శివారు ప్రాంతాల్లో నివాస గృహాలకు , బహిరంగ ప్రదేశాల్లో పనులు చేసే కార్మికులకు, సమస్యత్మక ప్రాంతాల్లో నీడ వుండేలా చూసుకోవాలి. స్థానికంగా ఉండే పార్కులను సాయంత్రము వేళల్లో తెరిచి ఉంచాలి. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. స్వచ్ఛంద సంస్థలు, రోటరీ క్లబ్, లయిన్స్ క్లబ్, ఇతర సేవా సంస్థల ఆధ్వర్యంలో తగిన వసతులు కల్పించాలి. త్రాగునీరు, మజ్జిగ పంపిణీ కోసం ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేసుకోవాలి. అధిక ఉష్ణోగ్రతలు నేపధ్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా, ఆసుపత్రుల చుట్టూ ఆవరణ చల్లగా ఉండే విధంగా చూసుకోవాలి. 108. 104 సేవలు అందుబాటులో ఉంచాలి. వాటిలో ఐస్ ప్యాక్, ఐ వి ఫ్లూయిడ్స్, మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. పశు సంవర్ధక శాఖ పశువులకు , కోళ్ల తదితర వాటి రక్షణ కోసం జాగ్రత్తలు తెలియ చేసే విధంగా గోడ ప్రతుల ద్వారా ప్రచారం నిర్వహించాలి. విద్యా శాఖ విద్యార్థులకి తగిన స్వచ్ఛమైన త్రాగునీరు స్కూల్స్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. అగ్ని మాపక కేంద్రం ఆద్వర్యంలో ప్రమాదాలు నివారణ కోసం ముందుస్తు చర్యలు తీసుకోవాలి. సమాచార,టెలికాం శాఖల ఆధ్వర్యంలో వాతావరణ కేంద్రం అధిక ఉష్ణోగ్రతలు హెచ్చరికలు నేపధ్యంలో ఎప్పటి కప్పుడు ప్రజల్లో విస్తృత స్థాయిలో ప్రచారము నిర్వర్తించిన, వివిధ సామాజిక మాధ్యమాల్లో అవగాహన కల్పించాలి .



# బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి మరువలేనిది

**- 3వ వార్డులో ఘనంగా పూలే జయంతి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**



మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి ని పురస్కరించుకుని మూల్ నివాస్ సంఘ్ మరియు బీసీ సంక్షేమ సంఘం నగర మాజీ అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతికి అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు బీసీ, ఎస్సీ, మైనారిటీ నాయకులు పల్లా వెంకటేశ్వరరావు,కాలేపు సత్యసాయిరామ్,మదీనా బాషా,దేబరుకుల శ్రీనివాస్, మదీనా బాషా,అమీర్,ధమర్సింగ్ బ్రహ్మాజీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లా ఆశీస్సులతో ప్రపంచం శాంతంగా ఉండాలి

**- పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** సామరస్యానికి , సర్వ మానవ సమానత్వానికి కరుణకు దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ మాసమని రాజమండ్రి వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి మార్గానీ భరత్ రామ్ అన్నారు.స్థానిక మెయిన్ రోడ్డు గాజీ సయ్యద్ అబాబాకర్ష మస్జిద్(చిన్న మసీదు)లో రంజాన్ మాసం పండుగ ఇఫ్తార్ విందు చివరి రోజు బుధవారం నాయకులు షేక్ సుభాని సోదరులు మిత్రబృందం ఆధ్వర్యంలో రంజాన్ పండుగ చివరి రోజు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఒకరోజు ఉపవాసం ఉండడం అంటేనే ఎంతో కష్టతరమని అయినా సరే నెల రోజులు పాటు ముస్లిం సోదరులు ఉపవాసం చేయటం, అల్లా ఆశీస్సులతో ప్రపంచం శాంతి తో, సుభిక్షంగా ఉండాలని అందరికీ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజమండ్రి నగర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అడపా శ్రీహరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామీనీడు మురళీమోహన్,ఎస్ కే ఏ హర్షద్, ఎండి ఉస్మాన్,ఉషీర్ భాయ్,ఆలీ, ఇమ్రాన్,సల్మాన్,సిద్దు, కిట్టు,బబ్బులు,సాయి,కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ముగింపు





**కొత్తపేట ఏప్రియల్ 11.విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం రాత్రి నెలవంక దర్శనంతో ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ ముగిసింది.నెల రోజుల ఉపవాసాల అనంతరం కొత్తపేట నియోజకవర్గంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.రంజాన్ మాసం ముగింపు సందర్భంగా అన్ని మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని కొత్తపేట కమ్మిరెడ్డిపాలెంలోని జామియామసీదు, మార్కెట్ వీధి, పలివెల,వానపల్లి, రావులపాలెం, ఈతకోట, గోపాలపురం, ఆలమూరు, ఆత్రేయపురం తదితర మసీదులలో మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు.రంజాన్ పండుగను పురస్కరించుకొని కొత్త దుస్తులు ధరించి చిన్నా పెద్దా అందరూ మసీదులకు చేరుకున్నారు.ఈ సందర్భంగా పిల్లలు,పెద్దలు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముభారక్ చెప్పుకున్నారు.ఉన్న వారు లేని వారికి పిత్రా రూపంలో దానాలు ఇస్తూ కనిపించారు.సేమియాలు,స్వీట్స్, డ్రై ఫ్రూట్స్ బంధువులకు ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకున్నారు. ముస్లింలు అధికంగా నివసించే కొత్తపేట మార్కెట్ ఏరియాలో పండుగ వాతావరణం కనిపించింది.పవిత్రమైన ఖురాన్ అవతరించిన మాసాన్ని రంజాన్ పండుగగా జరుపుకుంటామని ముస్లిం సోదరులు తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని వీరు అల్లాను ప్రార్థించారు.

## నేడు ఆత్రేయపురం మండలంలో విద్యుత్ నిలుపువేత

**కొత్తపేట ఆత్రేయపురం ఏప్రియల్ 11. విశ్వం వాయిస్ న్యూస్.** ఆత్రేయపురం మండలం లోని 11 కే వి లొల్ల లైను మరమ్మతుల కారణంగా ఆత్రేయపురం మండలంలోని లొల్ల, వాడపల్లి, మెర్లపాలెం గ్రామాలకు నేటి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును కావున ప్రజలందరూ సహకరించాలని ఇట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం రవికుమార్ తెలిపియున్నారు

## మీ గెలుపు కోసం మేము సైతం ...

**ఏప్రియల్ 11. విశ్వం వాయిస్ న్యూస్** మీ గెలుపు కోసం మేము సైతం... అంటూ వరుపుల సుబ్బారావు సతీమణి, ఏలేశ్వరం మండల మాజీ మండలాధీశురాలు వరుపుల వెంకటలక్ష్మి, శంఖవరం మండలాధీశుడు పర్వత రాజబాబు సతీమణి, లయన్స్ క్లబ్ రీజనల్ ఛైర్మన్ పర్వత జానకీదేవి, వారి మహిళా బృందాలు కూడా శంఖవరం మండలం అచ్చింపేట పంచాయతీలో వరుపుల, చలమలశెట్టి తరపున వారి విజయాన్ని కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లేసి ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావుని, ఎంపీగా చలమలశెట్టి సునీల్ ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వరుపుల దంపతులకు, పర్వత దంపతలుకు వేర్వేరుగా జనం నీరాజనాలు పలికారు. ఘనస్వాగతం పలికారు. కర్పూర హారతులు ఇచ్చి, విజయ తిలకం దిద్ది ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో శంఖవరం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు పర్వత రాజుబాబు, కొంతంగి సర్పంచ్ దూడల రామస్వామి, మాజీ షాడో సర్పంచ్ గింజాల కొండబాబు, మండల పార్టీ కన్వీనర్ నరాల శ్రీను, కొంతంగి పార్టీ యువజననేత దూడల శివ కుమార్ యాదవ్, శంఖవరం పార్టీ యువనాయకుడు పర్వత వివేక్, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి విద్యే మూలమని చాటిచెప్పిన పూలే

- భార్య సావిత్రి బా పూలే ద్వారా మహిళా విద్యకు కృషి
- పూలే ఆశయసాధనకు కృషి చేసిన శిష్యుడు అంబేద్కర్
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సానబోయిన రామారావు
- మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఘన నివాళి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** అణచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విద్య మూలమని గుర్తించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక విప్లవవేత్త అని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సానబోయిన రామారావు కొనియాడారు.బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం పూలేకు ఘన నివాళులు అర్పించారు.సంఘం అధ్యక్షుడు సానబోయిన రామారావు అధ్యక్షతన జరిగిన జయంతి కార్యక్రమంలో తొలుత పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సంఘం కోశాధికారి గుత్తుల సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి గొర్సా తాతబ్బాయి యాదవ్ తదితరులు పాల్గొని పూలేకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సానబోయిన రామారావు మాట్లాడుతూ ఆ రోజుల్లో బడుగు బలహీన వర్గాల కోసం ఉద్యమాలు చేసి పాఠశాలలు ఏర్పాటు చేసి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్ది బ్రిటిష వారితోకూడా పూలే శభాష్ అ ని వి ం చ ు క ు న్నా ర ని పేర్కొన్నారు.బీసీల విద్యకు పునాది వేశారని,మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగుతాయని తన భార్య సావిత్రి బాయిని విద్యావంతులినిచేసి ఆమె ద్వారా స్త్రీ విద్యకు బాటలువేసిన ఆచరణవాది అని కొనియాడారు.పూలే శిష్యుడిగా అంబేద్కర్ ఆయన సంస్కరణలు ఆచరించి రాజ్యాంగాన్ని రచించి బడుగుల కోసం రిజర్వేషన్లు పొందుపరిచారని పేర్కొన్నారు.అలాగే కేంద్ర మంత్రిగా బాబూ జగజ్జీవన్ రామ్ క్రాస్ సీడింగ్ చేయించి ఆహారధాన్యాల అధిక ఉత్పత్తికి కృషి చేశారని పేర్కొన్నారు. బీసీలంతా పూలే చూపిన మార్గంలో ఉద్యమించి బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు సాధించడానికి కృషి చేయాలని,అలాగే పాఠశాలలు ఎత్తివేస్తున్న ప్రభుత్వ విధానాలపై పోరాడి పాఠశాలలను కాపాడుకోవాలని, భవిష్యత్తులో విద్య అందరికీ అందాలని ప్రతిజ్ఞ చేయాలని సానబోయిన రామారావు కోరారు.సంఘం కోశాధికారి గుత్తుల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మహిళలు బయటకు రావడమే కష్టంగా ఉండే ఆరోజుల్లో స్త్రీ విద్యకు తన భార్య సావిత్రి బాయి ద్వారా కృషి చేసిన జ్యోతిరావు పూలే గొప్ప దార్శనికుడని కొనియాడారు.సావిత్రిబాయి పూలే స్త్రీ జాతికి వన్నె తెచ్చారని పేర్కొన్నారు.ప్రధాన కార్యదర్శి గొర్సా తాతబ్బాయి యాదవ్ మాట్లాడుతూ బడుగుల అభివృద్ధికి విద్య ప్రధాన ఆయుధమని గుర్తించిన పూలే వారికి ఆనాడే విద్యావకాశాలు కలగచేశారని చెప్పారు.

# ప్రశాంత వాతావరణంలో రాబోవు సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలు సహకరించాలి

**కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్**



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్** ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ప్రజల్లో ధైర్యం నింపేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించిన కాకినాడ జిల్లా పోలీసులు రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకుగాను కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాలతో, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన కేంద్రాలలో కేంద్ర పోలీస్ దళాలు, సివిల్ పోలీస్ లు సంయుక్తంగా కవాతు కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి డా. కె. హనుమంతరావు ఆదేశాలతో, గురువారం కాకినాడ త్రి టౌన్ పోలీసు స్టేషన్ సీఐ ఏ .కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో కాకినాడ త్రి టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ ఏరియా లలో కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక కాకినాడ త్రి టౌన్ పోలీసు స్టేషన్ పోలీసులు కవాతు నిర్వహించారు

ఈ సందర్భంగా కాకినాడ త్రి టౌన్ పోలీసు స్టేషన్ సీఐ కృష్ణ భగవాన్ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కేంద్ర పోలీస్ బలగాలు భద్రత, భరోసా ఉంటుందని తెలియజేసేందుకు ఈ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు

అదేవిధంగా పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కే .లతా కుమారి ఆదేశాలతో, గురువారం తొండంగి పోలీసు స్టేషన్ ఎస్ ఐ బి .వినయప్రతాప్ ఆధ్వర్యంలో తొండంగి పోలీసు స్టేషన్ పరిధి లోని ఎల్లయ్యపేట, కొత్తపేట, ఎర్రయ్యపేట, కుమ్మరి పేట, గొల్లముసలయ్యపేట, వాడముసలయ్యపేట, దానవాయిపేట మరియు ఒంటిమామిడి గ్రామాలలో కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక తొండంగి పోలీసు స్టేషన్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా తొండంగి పోలీసు స్టేషన్ ఎస్ ఐ బి .వినయప్రతాప్ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కేంద్ర పోలీస్ బలగాలు భద్రత, భరోసా ఉంటుందని తెలియజేసేందుకు ఈ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు.

# ఉదయం 9లోపే పూలే జయంతి చేయాలి

**93 బీసీ కులాల ఐక్యవేదిక డిమాండ్**



**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్** దేశవ్యాప్తంగా వెనుకబడిన వర్గాల వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, వర్ధంతి వేడుకలను ఆరోజున ఉదయం 9 గంటలలోపే నిర్వహించే విధంగా ఆయా జిల్లాలకు చెందిన ఉన్నతాధికారులు సర్కులర్లు జారీ చేయాలని 93 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు డిమాండ్ చేశారు. బలహీన వర్గాలు ఎంతగానో ఆరాధించే పూలే జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూడా తమ ఇష్టం వచ్చిన సమయంలో వస్తున్నారని దీనివల్ల తమ నాయకుడి పట్ల గౌరవం లేదనే భావన వస్తోందన్నారు.


అలాగే తాము ముందుగా వచ్చి వారి కోసం వేచి చూడాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల తగు సమయంలోగా వేడుకలు నిర్వహించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాకినాడలోని గర్ల్స్ పోలిటెక్నిక్ వద్ద ఉన్న పూలే విగ్రహం దగ్గర 198వ జయంతి వేడుకలను


93 బీసీ కులాల ఐక్యవేదిక, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా తాము తిరిగి పున: ప్రారంభించి పాలాభిషేకం నిర్వహించి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. బీసీలను గుర్తించి వారికి తగు ప్రాధాన్యత కల్పించి చట్టసభల్లో పంపించే విధంగా ఆయా రాజకీయ పక్షాలు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్తామని భాస్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు చొల్లంగి వేణుగోపాల్, బీసీ నాయకులు ఏవిడి మెంటారావు, చొల్లంగి వీరబాబు, మల్లాడి రాజు, ముగ్గుల బాబురావు, ఇసంశెట్టి బాబ్జి, వనమాడి రాజా, ఉమా, సురేష్, కే రమేష్ కుమార్. సిగంపల్లి భాస్కర్, రాజకుమార్, రామారావు తదితరులు పాల్గొన్నారు.


# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకెక్కిన సాత్విక

- యోగాసనంలో అద్భుత ప్రదర్శన
- సాత్విక డెఫ్న్ స్కూలులో 7వ తరగతి విద్యార్థిని
- అభినందనలతో ముంచెత్తుతున్న నగర ప్రముఖులు









**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ దినపత్రిక**

**ప్రత్యేక కథనం:** పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్న చందాన్న చిన్నారి వెలుగుబంటి సాత్విక యోగాసనాలలో తనదైన ప్రతిభను చాటుతోంది. ఎందరో ప్రముఖుల అభినందనలు అందుకుంటోంది. గత జనవరి నెల 19న తమిళనాడు ప్రభుత్వం, స్పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ తమిళనాడు సంయుక్తంగా చెన్నై జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన 'చిన్ స్టాండ్ పోజ్' ప్రదర్శనలో మన రాజమండ్రి నగరానికి చెందిన సాత్విక పాల్గొంది. ఒకేసారి 302 మంది పాల్గొనడం ఒక విశేషం.

'చిన్ స్టాండ్ పోజ్' అంటే తెలుగులో "పూర్ణ శలభాసనం"అంటారు. అంటే గడ్డాన్ని బేలన్స్ గా చేసుకుని మొత్తం దేహాన్ని పైకి నిలబడి ఉంచడం. ఇదేమీ ఆషామాషీ ఆసనం కాదు. ఎంతో సాధన చేస్తేనే కానీ ఈ ఆసనాన్ని ప్రదర్శించడం కష్టం. అటువంటిది చిన్నారి సాత్విక అత్యద్భుతంగా ప్రదర్శించి ప్రముఖుల ప్రశంసలు పొందింది.గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానాన్ని దక్కించుకుంది.గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నిర్వాహకులు సాత్వికకు ప్రశంసాపత్రంతో పాటు, వరల్డ్ రికార్డ్స్ లో సాత్విక పేరు నమోదు చేసినట్లు అధికారిక పత్రాన్ని, సర్టిఫికేట్ ను అందజేశారు.ఈ చిన్నారి సాత్విక తండ్రి దామోదర్ నగరంలోని ప్రయివేటు కంపెనీలో పనిచేస్తున్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మక మైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో తమ పాఠశాల విద్యార్థినికి స్థానం దక్కడం పట్ల సాత్వికను డెఫ్న్ పాఠశాల యాజమాన్య సముచిత రీతిన సత్కరించి అభినందనలు తెలిపింది.

## కొంకాపల్లి హెటల్ సామ్రాట్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** కొంకాపల్లి హెటల్ సామ్రాట్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం కామన ప్రభాకరరావు అద్యక్షతన జరిగింది.ముఖ్య అతిధులుగా ఏ ఐసిసి ఎన్నికల పరిశీలకులు మనోజ్ చౌహాన్,ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్లు సుంకర పద్మశ్రీ,జంగా గౌతమ్ లు హాజరయ్యారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థులు అయితాబత్తుల సుభాషిణి,కాంగ్రెస్ నాయకులు చీకట్ల అబ్బాయి, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబీ తదితరులు పాల్గొన్నారు.

## కూడా సరైన ఆధారాలు ఉండాలి:

**ఎంపిడిఓ కృష్ణ మోహన్**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల కోడ్ అమలు లో భాగంగా గురువారం అల్లవరం లో ఎం సి సి బృందం వివిధ వాహనాలను ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ నేతృత్వం లో తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రయాణీకులు, వ్యాపారులు 50 వేలు మించి నగదు కూడా తీసుకు వెళ్తే తగు ఆధారాలు ఉండాలని అవగాహన కల్పించారు. కలెక్షన్ ఏజెంట్స్ కూడా తమతో నగదు ఉంటే ఆ సొమ్ముకు ఆధారాలు రసీదులు వంటివి తనిఖీ లో చూపాలని తెలిపారు. బియ్యం పంపిణీ వాహనాలు ఎటువంటి రాజకీయ నేతల ఫోటోలు కలిగి ఉండరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు పాల్గొన్నారు.

## పూలె జాతికి స్ఫూర్తి : గిడుగు రుద్రరాజు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** స్థానిక గోరక్షణపేటలో గల పూలె విగ్రహనికి పూల మాల వేసి నివాళి అర్పించారు.పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సంఘ సంస్కర్త,పూలే ఆనాడు సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన మహనీయ మూర్తి అని పేర్కొన్నారు. ఆయన తో పాటు ఆయన భార్య సావిత్రిబాయి పూలే కూడా ఆనాడు అనేక మంది బాలికలకు విద్యాబోధన చేసి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేలాగా కృషి చేశారన్నారు.ముఖ్యంగా ఆనాటి దురాచారాలైన బాల్యవివాహాలను రూపుమాపేందుకు కృషి చేశారని,అలాగే వితంతువులకు పునర్వివాహాలు చేశారన్నారు.అటువంటి సమతా మమతలు కలిగిన మానవతా మూర్తి పూలే మహనీయుడని, ఆయన త్యాగం ఎన్నటికీ మరచిపోలేనిదని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి బోడ వెంకట్, ముండ్రు శ్రీనివాస్,అధికార ప్రతినిధి కూనపరెడ్డి శ్రీనివాస్,కొవ్వూరి శ్రీనివాస్,కాటం రవి, పి. శ్రీనివాస్,ప్రతాప్, తిరుమల,ఎన్ ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి నాయకులు పాల్గున్నారు

## సలపాక గ్రామంలో వైస్సార్సీపీ ఇంటింటా ప్రచారం




**విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం :**నియోజకవర్గం కాజులురు మండలంలో వున్నా దళితవాడాలను సందర్శించి మళ్ళీ జగన్ సీఎంగా చేయుటకు మరియు రాజ్య సభ సభ్యులు పిల్లి బోసు తనయుడు పిల్లి సూర్య ప్రకాష్ ఎమ్మెల్యే గా గెలుపే లక్ష్యంగా మరియు అమలాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్ గెలిపించడమే ధేయంగా ఇంటింటా ప్రచారంలో భాగంగా సలపాక గ్రామంలో సామాజిక ఓటర్ల ను కలిసి ఫేన్ గుర్తుకు ఓటు వేసి సూర్య ప్రకాష్ ని గెలిపించిమని కోరడమైనది.ఈ సందర్బంగా నియోజకవర్గం వైసీపీ నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో వైసీపీ పార్టీకి తిరుగులేదని ప్రజలు అందరూ కలిసి గెలియించే విధంగా పనిచేస్తాం అంటున్నారు అని తెలీజేశారు.

## అడపా కనకరాజును పరామర్శించిన జక్కంపూడి



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** వైఎస్ ఆర్సిపి కోరుకొండ మండల కన్వీనర్ అడపా కనక రాజు మాతృమూర్తి అడపా గంగరాజు ఇటీవల స్వర్గస్తు లైనారు. గురువారం కోటి గ్రామంలో కనకరాజు స్వగృహం నందు వైఎస్ఆర్సిపి సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం స్వర్గీయ గంగరాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు అడపా కుమార్, అడప హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు అభివృద్ధి "వ.సు.వు"తోనే సాధ్యం..!?




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కొంతంగి, అచ్చింపేట, ప్రత్తిపాడు మండలం ఉద్దండ జగన్నాథపురం గ్రామాల్లో నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించింది. నియోజకవర్గ పార్టీ అధినేత, ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు నేతృత్వంలో సాయంత్రం 4 నుంచి 6.30 గంటల వరకు ఉద్దండ జగన్నాథపురంలో గడప గడపకూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేరుతో వ.సు.వు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికలలో ప్యాను గుర్తుపై ఓటేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించండి. పేదల ప్రభుత్వానికి పట్టం కట్టండి. అందరికి అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి అంటూ విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా తనను, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్ ను గెలిపించాలని కోరారు.

అనంతరం 6.30 గంటల 8 గంటల వరకు కొంతంగి కొత్తూరు గ్రామ పంచాయతీ ప్రథమ పౌరుడు, పంచాయతీ సర్పంచ్ దూడల రామస్వామి నేతృత్వంలో పార్టీ ప్రచారం చేపట్టారు.

గత మండల ప్రజా పరిషత్తు ఎన్నికల్లో తెలుగుదేశం దేశం పార్టీ నుంచి గ్రామ ఎంపీటీసీ సభ్యునిగా పోటీ చేసి గట్టి పోటీ ఇచ్చి స్వల్ప తేడాతో ఓటమి పాలైన బలమైన నాయకుడు ఆకేటి శ్రీను ఇటీవల కాలంలో లింగంపర్తిలో వరుపులను మర్యాద పూర్వకంగా కలసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తనతో పాటే తన వర్గీయులను, తన కుటుంబీకులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు కృషి చేసి ఒప్పించారు.

ఈ క్రమంలో నేడు తన ఆధ్వర్యంలో ఆకేటి సత్యనారాయణ, ఆకేటి గోవిందు, ఆకేటి రాంబాబు, కూనిశెట్టి చిన్న అప్పారావు, కొనిశెట్టి రామకృష్ణ, వెదుళ్ళ విష్ణు, వెదుళ్ళ సత్యనారాయణ, ఉమ్మడి చంద్రరావు, ఉమ్మడి రమణ, తోకల ప్రసాద్, తోకల సూరిబాబు, సుందర శ్రీను, జీలకర్ర రమణ, తేటకాయల రమణ, రామిశెట్టి శ్రీను, రామిశెట్టి రమణ, మిరియాల శివ దుర్గ, ఆకేటి వరలక్ష్మి, గొర్లి సత్యవతి వంటి ముఖ్యులతో తోబాటు సుమారు 30 కుటుంబాలకు చెందిన పలువురు ఒక రాజకీయ పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరేలా ఆకేటి శ్రీను కృషి చేశారు. వీరందరికి కండువాలను కప్పి పార్టీలోకి ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సాదరంగా ఆహ్వానించారు.

## బీసీ వర్గాలను నమ్మించి మోసం చేసిన జగన్ రెడ్డి

**బీ.సీ.ల ప్రగతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం...**

**37 వ డివిజన్ జయహో బీసీ సమావేశంలో కొండబాబు..**



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

బీసీలకు వెన్నుదన్నుగా ఆనాడు ఎన్టీఆర్ చంద్రన్న నిలిచి బీసీల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడితే, బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఐదేళ్ల కాలంగా బీసీలను మోసం చేసి పాలన సాగిస్తున్నాడని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక 37 వ డివిజన్ ఓల్డ్ బస్టాండ్ ప్రాంతం నందు గురువారం జయహో బీసీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కుల వ్యవస్థ వల్ల అణిచివేయబడిన అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో, శ్రమతోనే ప్రగతి సాధ్యమని నమ్మి బీసీల ఎదుగుదలే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్, చంద్రబాబు సారధ్యంలో బీసీ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి బీసీల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని, మత్స్యకార, వాల్మీకి, బోయ, రజక, నాయి బ్రాహ్మణ, చేనేత, యాదవ, గీత కార్మిక కులాలకు ఆదరణ పథకం ద్వారా కుల వృత్తిదారులకు కులవృత్తి పనిముట్లు అందించి, బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ వర్గాలకు సబ్సిడీ రుణాలు అందించి ఆదుకోగా, నేడు జగన్ రెడ్డి బీసీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీరం చేసి, బీసీ కార్పొరేషన్ నిధులను దారి మళ్లించి బీసీ వర్గాల్ని నమ్మించి మోసం చేశాడని, గత తెలుగుదేశం ప్రభుత్వం అందించిన 30 సంక్షేమ పథకాలను రద్దు చేసి బీసీలకు జగన్ రెడ్డి వెన్నుపోటు పొడిచాడని, బిసి వర్గాలను మోసం చేసిన జగన్ రెడ్డిని ఆంధ్ర రాష్ట్రం నుండి తరిమికొట్టి బీసీలకు వెన్ను దన్నుగా నిలిచిన తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి బీసీ వర్గాలు ఏకతాటిపై నిలిచాయని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వ పాలనలో బీసీ ప్రాంతాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని, బీసీ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే మరలా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కొండబాబు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, ఎస్ కే రహీమ్, డివిజన్ నాయకులు మల్లాడి గంగాధరం, పాలెపు ధర్మారావు, మల్లాడి నూకేష్, మల్లాడి లోవరాజు, దండుప్రోలు సూర్యనారాయణ, కొప్పాడి రాజు, లంకె మురళి, రేపు సురేష్, మాత వరప్రసాద్, ప్రసన్న, మంగాదేవి, ముమ్మసాని లక్ష్మి, బొమ్మిడి మంగ, బొడ్డు రాజు, మణి, లక్ష్మణరావు, వీరబాబు, బీసీ నాయకులు కేవీఎస్ మూర్తి, మేడిశెట్టి చిన్ని, చింతా పేర్రాజు, బొడ్డు అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యం

## సిపిఎం జిల్లా విస్తృత సమావేశంలో ఏవి నాగేశ్వరరావు

**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

దేశ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే మతోన్మాద బిజెపి ఈ దేశంలో అధికారంలోకి రాకుండా చేయడమే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు )పార్టీ లక్ష్యమని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏవి నాగేశ్వరరావు అన్నారు. కాకినాడ సుందరయ్య భవన్ లో సిపిఎం కాకినాడ జిల్లా విస్తృతస్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన పలువురు ప్రముఖులకు సంతాపం తెలియజేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బిజెపిని అధికారంలోకి రాకుండా చూడటం, పార్లమెంట్లో మార్క్సిస్టుల బలాన్ని పెంచుకోవడం లక్ష్యంగా పార్టీ పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఒకపక్క బీజేపీతో జతకట్టిన తెదేపా జనసేన కూటమిని ఓడించడంతోపాటు,నిరంతరం బిజెపికి అంట కాగుతున్న, నిరంకుశ వైకాపాను గద్దె దింపటమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

ఈ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తక్షణమే పార్టీ యూనిట్లను సమావేశపరిచి ఈ లక్ష్యాలను గ్రామస్థాయిలో తీసుకువెళ్లడానికి కృషి చేయాలని సూచించారు. రాజ్యాంగ రక్షణ, రాష్ట్రాల హక్కులు, ప్రజాస్వామిక హక్కుల రక్షణకై ప్రజలంతా బిజెపిని ఓడించాలని సిపిఎం పిలుపు ఇచ్చిందని నాగేశ్వరరావు తెలిపారు. ప్రజలపై భారాలు మోపి అనేక రకాల పన్నులు వేసిన వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ రాష్ట్రంలో నిరంకుశత్వాన్ని పెంచిందని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పాలక పార్టీలుఎన్నికల్లో కోట్ల కుమ్మరిస్తున్నాయని, ప్రత్యామ్నాయ విధానాలతో , ప్రజా విరాళాలతో సిపిఎం ముందుకు వెళ్తుందని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం. రాజశేఖర్ తెలిపారు. ఎలక్ట్రోరల్ బాండ్ల అవినీతి రొంపిలోకి దిగకుండా ఎదిరించి, కోర్టులో పోరాడిన పార్టీ సిపిఎం అని తెలిపారు .

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక న్యాయంకై కులగణన చేపడతామని , దామాషా ప్రకారం నిధులు, రిజర్వేషన్లు అమలు చేస్తామని సిపిఎం ప్రకటించిందని తెలిపారు. సిపిఎం కేంద్ర కమిటీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా




కన్వీనర్ మోర్త రాజశేఖర్, కమిటీ సభ్యులు కేవస్ శ్రీనివాస్, దువ్వా శేష బాబ్జి, కరణం ప్రసాద్, జి.బేబీ రాణి, పి. వీరబాబు, తిరుమల శెట్టి నాగేశ్వర రావు, టి ఈశ్వరావు, కుంచె చిన్న, సిరిపురపు శ్రీను, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## మహాశక్తి పథకాలు వారి ఆర్థిక పురోగతిని పెంచుతాయి

**కొత్తపేట ఏప్రియల్ 11. విశ్వం వాయిస్ న్యూస్**

కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు మరియు జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు 50 సంవత్సరాలకే 4 వేల రూపాయల పెన్షన్ ని అందించడం జరుగుతుందని తెలిపారు. కాపు కార్పొరేషన్ ద్వారా మరలా రుణాలను ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. జగన్ ప్రభుత్వం వచ్చాకా రద్దు చేసిన దళితుల పథకాలను పునరుద్ధరించడమే కాకుండా మరిన్ని పథకాలను తీసుకొస్తామని అన్నారు.

అన్ని వర్గాలకు వారు అభివృద్ధి చెందేలా పథకాలు ఉన్నాయని వివరించారు. మహిళలకు పెద్దపీట వేస్తుందని మహాశక్తి పథకాలు వారి ఆర్థిక పురోగతిని పెంచుతాయని సత్యానందరావు వివరించారు.

బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ వానపల్లి గ్రామం అంటే మా సొంత ఊరి సరిహద్దే కాదని సొంత గ్రామం లాంటిదే అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా అభివృద్ధిలో ఏమాత్రం రాజీ పడమని అన్నారు. లంక గ్రామాల్లో వారి ఇక్కట్లు తెలుసని వారి సమస్యకు, ఇక్కట్లు తీర్చేలా అన్న సత్యనందరావుతో కలసి ప్రణాళికలు వేస్తామని తెలిపారు. గత అయిదేళ్లుగా గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు తొలగాలంటే తమ రెండ్లు ఓట్లను అన్న సత్యనందరావుకు,మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి తనయుడు గంటి హరీష్ కు వేయాలని గ్రామస్తులను కోరారు.

## కాకినాడ జిల్లాలో ఏడు రోజులుగా కొనసాగిన ఆపరేషన్ స్వేచ్ఛ...2024 స్టేజ్

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ సిఐడి ప్రధాన కార్యాలయ ఆదేశాలతో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపిఎస్ పర్యవేక్షణలో చైల్డ్ లేబర్, బాండెడ్ లేబర్ లను గుర్తించి నిర్మూలించాలనే లక్ష్యంతో ఈ నెల ఐదవ తేదీ నుండి ఈ రోజు పదకొండవ తేదీ వరకు కాకినాడ జిల్లా ఏహెచ్టీయూ (ఏంటి హ్యూమన్ ట్రాఫికింగ్) పోలీసు అధికారులు మరియు సిబ్బందితో కూడిన బృందం జిల్లా కార్మిక శాఖ, ఇతర ఎన్జీఓల భాగస్వామ్యంతో ఈ ఏడు రోజులు పెద్దాపురం, కాకినాడ రెవెన్యూ డివిజన్ లలోని వాణిజ్య, వ్యాపార సముదాయాలలో బాల కార్మికులు (02) , బాండెడ్ లేబర్ క్రింద పనిచేస్తున్న వారిని గుర్తించి విముక్తి కల్పించడం, సమాన పనికి సమాన వేతనం అందేలా చర్యలు తీసుకోవడం జరిగింది ఈ సముదాయాల యజమానులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

కాకినాడ జిల్లా ఏహెచ్టీయూ నోడల్ ఆఫీసర్ గా వున్న కాకినాడ మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రరావు ఆధ్వర్యంలోని ఏడుగురు పోలీసు బృందం కాకినాడ జిల్లా కార్మిక శాఖలోని వరుసగా కాకినాడ, పెద్దాపురం, ఏలేశ్వరం సహాయ లేబర్ అధికారులు జి లక్ష్మీ స్నేహ, జీ సత్యనారాయణ , వి శేఖర్ ల బృందాలతో సమన్వయం చేసుకుంటూ ఈ ఆపరేషన్ స్వేచ్ఛ 2024 ను నిర్వహించడం జరిగిందని ఈ ప్రకటన ద్వారా తెలియజేసారు .ఈ కార్యక్రమం లో పోలీస్ బృందాలు మరియు కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నిరంతరం పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిభాపూలే

**అమలాపురం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

బడుగు వర్గాల ఆశాజ్యోతి, అట్టడుగు వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిభాపూలే ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. గురువారం జ్యోతిభాపూలే 198వ జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో స్థానిక కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిభా పూలే జయంతిని పురస్కరించుకుని పూలే చిత్ర పటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్ఛాలతో జిల్లా కలెక్టర్ నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల రక్షణ అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్ర మాలన్నింటికీ జ్యోతిభాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలే ఆదర్శాలన్నారు. సామాజిక రుగ్మతలను వెనుకబాటుతనాన్ని రూపుమాపే ఉద్యమానికి నాంది పలికిన జ్యోతి భా పూలే ఎందరో సంస్కర్తలకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. సమాజంలో జరుగుతున్న అకృత్యాలను దోపిడీలను ఎదిరించి విద్య ద్వారా పీడిత వర్గాలలో ఆత్మగౌరవం కోసం పోరాట జ్వాలను రగిలించార న్నారు. రెండు శతాబ్దాలు క్రితం జన్మించిన పూలే గురించి నేటికీ చిరస్మరణీయుడుగా బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషికి నిదర్శనంగా ఈ వేడుకలు నిర్వహిం చుకుంటున్నామన్నారు. మహిళా విద్యతో అభ్యుదయ పదం వైపు మహిళలను నడిపించి జ్యోతిభా పూలే నవ సమాజ నిర్మాతగా పేరొందారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్అజయ్ మాట్లాడుతూ భారతీయ సామాజిక కార్యకర్తగా, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త, రచయితగా కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన కుల ప్రజలను విద్యావంతులను చేయడం ద్వారా భార్య సావిత్రీ బాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించడం. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులని, సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మిన వ్యక్తి అన్నారు. మానవ హక్కులు ఉల్లంఘనకు గురికాకుండా సమ సమాజ స్థాపన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహాయోధుడన్నారు. సమాజాన్ని అధ్యయనం చేసి జ్ఞానాన్ని సముపార్జించిన మహనీ యుడన్నారు బహుముఖ ప్రజ్ఞాశా లిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశాడని ఆయన సేవలను కొనియాడారు. ఆధునిక భారత దేశంలో మొదటి సామాజిక ఉద్యమకారుడు గొప్ప సంస్కర్త అయిన జ్యోతి భాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను గురువుగా భావించారన్నారు. అందరికీ సమాన హక్కుల సాధన వంటి లక్ష్యాలతో సత్యశోధక్ సమాజ్ ద్వారా విస్తృత ప్రచారం గావించారన్నారు. ప్రతి వ్యక్తికి ప్రభుత్వ అభివృద్ధి పలాలు అందించడం ద్వారా పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలే ఆదర్శంగా నిలుచున్నారు . కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాటం చేసిన యోధుడు పూలే అన్నారు. మహిళాభ్యుదయానికి కృషిచేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. అణగారిన వర్గాల ప్రజలకు స్వేచ్ఛ సమాన త్వపు హక్కులు కల్పించడం కోసం సత్యశోదక్ సమాజ్ ను ఏర్పాటు చేశారన్నారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే కూడా ఆయన బాటలో పయనించి విద్యతోనే మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే సంకల్పంతో స్త్రీ విద్య కోసం విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వై సాంబమూర్తి కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా రెడ్ ఎఫ్ ఎంలో ఉగాది సంబరాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

స్థానిక జె ఎన్. రోడ్డులోని వెంకటేశ్వరా కన్వెన్షన్ లో రెడ్ ఎఫ్ ఎం ఆధ్వర్యాన ఆశీర్వాద్ కారం సౌజన్యంతో ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆత్మీయ పూరిత వాతావరణంలో సాగిన ఈ సంబరాలలో రెడ్ ఎఫ్ ఎం వారు శ్రోతలకు ఉగాది పచ్చడి తయారు చేయటం , పుల్లెల సత్యనారాయణతో పంచాగ శ్రవణం, పిలల్లకు గేమ్స్, ఇంకా ట్రెడిషనల్ ఫ్యాషన్ వాక్ లాంటి ఎన్నో ఔత్సహిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మోటివేషనల్ స్పీకర్ ఆశ్లేష,గవర్నమెంట్ హాస్పిటల్ డీన్ రమేష్ కిషోర్ వారి శ్రీమతి వేణుమాధవి హాజరయ్యారు. రెడ్ ఎఫ్ఎం స్టేషన్ హెడ్ శ్రీనివాస్ నీహార్, రెడ్ ఫన్ టీం పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అలాగే ఆశీర్వాద వారి గిఫ్ట్ హాంప్స్ అందజేశారు.

## మద్యం అక్రమ రవాణాపై నిఘా

**ప్రధాన ఎన్నికల అధికారి మీనా ఆదేశాలు**




**విశ్వం వాయిస్ దినపత్రిక:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం అక్రమ రవాణాను నియంత్రించేందుకు వెబ్‌క్యాస్టింగ్, జిపిఎస్ సాంకేతికత ద్వారా నిఘా పెంచేందుకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఎమ్‌డిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. మద్యం తయారీ సంస్థలు, మద్యం గోడౌన్లలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, మద్యం తయారీ, నిల్వ చేసేటువంటి కీలక స్థానాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా సంస్థలు, గోడౌన్లకు వచ్చి వెళ్లే వాహనాలు, మద్యం తరలించే వాహనాలకు జిపిఎస్ కనెక్టివిటీని ఏర్పాటు చేయాలన్నారు. తయారీ సంస్థల నుంచి మద్యం షాపులు, బార్లు ఇతర సంస్థలకు సరఫరా చేస్తున్న వాహనాలపై జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా నిఘా ఉంచాలని ఆదేశించారు.

సినీ వాయిస్ CINEMA

## 'చిట్టి'.. ఎక్కడ..



జాతిరత్నాలు' చిట్టి తన బ్యూటీఫుల్ లుక్స్‌లో ఆకట్టుకుంటోంది. ఫరియా అబ్దల్లా లేటెస్ట్ అవుట్ ఫిట్‌లో మరింత అందంగా మెరిసింది. ప్రస్తుతం ఆ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. యంగ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా 'జాతిరత్నాలు' చిత్రంతో తెలుగు ఆడియెన్స్‌కు పరిచయం అయిన విషయం తెలిసిందే. తొలిచిత్రంతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. చిట్టి పాత్రలో అందరినీ కట్టిపడేసింది. ఆడియెన్స్ తో పాటు యువతలో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. తన నటన, అందానికి తగిన గుర్తింపు దక్కింది. ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో మాత్రం ఎప్పుడూ యాక్టివ్ గానే కనిపిస్తోంది. తాజాగా ట్రెడిషనల్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంటోంది. లేటెస్ట్ గా ఫరియా అబ్దుల్లా పంచుకున్న ఫొటోస్ అట్రాక్ట్ చేస్తున్నాయి.ఈ ఫొటోల్లో ఫరియా సంప్రదాయ దుస్తుల్లో మెరిసి ఫిదా చేసింది. క్యూట్ స్టిల్స్ తో తన అభిమానులు, నెటిజన్లను ఆకట్టుకుంది. ఆమె ఫొటోలను లైక్స్, కామెంట్లతో మరింతగా వైరల్ చేస్తున్నారు.

## రామ్ చరణ్‌కు డాక్టరేట్..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అరుదైన గౌరవం దక్కించుకున్నాడు. రామ్ చరణ్ కి ఓ ప్రముఖ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. తమిళనాడు చెన్నైలోని వేల్స్ వర్సువల్ యూనివర్సిటీ రామ్ చరణ్ కు గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. కళారంగానికి చరణ్ చేసిన సేవలకు గాను ఈ డాక్టరేట్ ప్రదానం చేయబోతున్నట్టు యూనివర్సిటీ వెల్లడించింది. ఏప్రిల్ 13న చెన్నైలోని పల్లవరంలో వేల్స్ వర్సిటీ స్నాతకోత్సవం



జరగనుంది. ఈ కార్యక్రమానికి రామ్ చరణ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా ఏఐసీటీఈ అధ్యక్షుడు డీజీ సీతారాం%ూ% రామ్ చరణ్ కు డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు. దీంతో చరణ్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చరణ్ కి అభినందనలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్‌తో వరల్డ్ వైడ్ పాపులారిటీ సంపాదించుకున్నాడు రామ్ చరణ్. ఆ తర్వాత వరుస సినిమాలను లైన్లో పెట్టాడు. ప్రస్తుతం రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ షూట్ లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా తర్వాత బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఓ సినిమా, ఆ తర్వాత సుకుమార్ తో ఓ సినిమా చేయబోతున్నాడు.



## ఐశ్వర్య మంతా కళ్లలోనే...

డస్కీ భామ ఐశ్వర్య రాజేశ్ నయా లుక్ తో కట్టిపడేస్తోంది. తాజాగా అభిమానులతో పంచుకున్న ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఓవైపు సినిమాలతో అలరిస్తున్న విషయం తెలిసిందే. ఎక్కువగా తమిళ సినిమాల్లో నటిస్తోంది. చివరిగా తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'వరల్డ్ ఫేమస్ లవర్', నాని సినిమా 'టక్ జగదీష్', సాయి ధరమ్ తేజ్ 'రిపబ్లిక్' చిత్రాల్లో మెరిసి ఆకట్టుకుంది. ఇప్పుడు మాత్రం కోలీవుడ్ లోనే వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. తమిళంతోపాటు మలయాళం చిత్రాలతో బిజీగా ఉంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలను రిలీజ్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇటు సినిమాలతో బిజీగా ఉన్నా.. తన అభిమానుల కోసం సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా కనిపిస్తోంది. తన గురించిన అప్డేట్స్ ను అందిస్తూ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ఐశ్వర్య రాజేశ్ కూడా బ్యూటీఫుల్ లుక్స్ లో మెరుస్తూ ఆకట్టుకుంటోంది. అదిరిపోయే అవుట్ ఫిట్లలో ట్రెండీగా మెరుస్తూ తన ఫ్యాన్స్ ను, నెటిజన్లను కట్టిపడేస్తోంది.తాజాగా పాయింట్, మ్యాచింగ్ టాప్ లో మెరిసింది. తన అవుట్ సమ్మర్ స్పెషల్ గా కనిపిస్తోంది. ఏదేమైనా డస్కీ బ్యూటీకి బాగా సెట్ అయ్యింది. అలాగే ఆమె ఫొటోలకు ఇచ్చిన ఫోజులు కూడా అదిరిపోయాయి.

---

క్రీడా వాయిస్

# సింధుకు చుక్కెదురు

### ప్రీ క్వార్టర్‌ఫైనల్లో పరాజయం

### తనీశ, అశ్విని జోడీ, ప్రణరు సైతం

**ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్**



2024 పారిస్ ఒలింపిక్స్ ముంగిట టీమ్ ఇండియా షట్లర్లకు గట్టి ఎదురుదెబ్బ. పారిస్ ఒలింపిక్స్‌లో పతకాలు ఆశిస్తున్న మన షట్లర్లు.. బ్యాడ్మింటన్ పవర్‌హౌస్‌లు తలపడే ఆసియా చాంపియన్‌షిప్స్‌లో సత్తా చాటాలని తపించారు. కానీ వరల్డ్ నం.1 జోడబీ సాత్విక్, చిరాగ్‌లు పోటీ నుంచి తప్పుకోగా.. బరిలో నిలిచిన అగ్ర షట్లర్లు సింధు, లక్ష్యసేన్, ప్రణరు, శ్రీకాంత్‌లు మట్టికరిచారు. ఆసియా బ్యాడ్మింటన్ వైఫల్యంతో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులు మరింత ఒత్తిడిలో పడ్డారు!. **నింగ్‌బో (చైనా) :** ప్రతిష్టాత్మక ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో భారత షట్లర్ల పోరాటానికి తెరపడింది. జంబో బృందంతో చైనాకు చేరుకున్న భారత బ్యాడ్మింటన్ జట్టు.. రెండో రౌండ్‌కే చాప చుట్టేసింది. 2024 పారిస్ ఒలింపిక్స్ ముంగిట ఫామ్‌లోకి రావాలని ప్రయత్నిస్తున్న రెండు సార్లు ఒలింపిక్ మెడలిస్ట్ పి.వి సింధు మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లో పరాజయం పాలైంది. 69 నిమిషాల పాటు సాగిన ప్రీ క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో పి.వి సింధు పోరాడినా ఓటమి తప్పలేదు. మ్యాచ్‌కు ముందు చైనా షట్లర్, ఆరో సీడ్ హన్ వీపై 5-0 క్లీన్ రికార్డుతో బరిలోకి దిగిన సింధు మూడు గేముల మ్యాచ్‌లో నిరాశపరిచింది. 18-21, 21-13, 17-21తో సింధు పోరాడి ఓడింది. ప్రీ క్వార్టర్స్ మ్యాచ్‌ను సింధు దూకుడుగా మొదలెట్టింది. 8-4తో ఆరంభంలోనే ఆధిక్యం దక్కించుకుంది. 14-8తో మరింత ముందుకెళ్లిన సింధు ఆ తర్వాత వరుస తప్పిదాలు చేసింది. సుదీర్ఘ ర్యాలీలతో సింధుపై పైచేయి సాధించిన చైనా షట్లర్ 15-15తో స్కోరు సమం చేసింది. గేమ్‌ను నియంత్రణలోకి తీసుకున్న హన్.. వెనక్కి తగ్గలేదు. 21-18తో తొలి గేమ్‌ను సొంతం చేసుకుంది. కీలక రెండో గేమ్‌లో సింధు ఎదురుదాడి చేసింది. దూకుడుగా ఆడుతూ పాయింట్ల వేట సాగించింది. దీంతో 16-8తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. పుంజుకునేందుకు చైనా అమ్మాయి ఎన్ని ప్రయత్నాలు చేసినా సింధు జోరు తగ్గలేదు. 21-13తో రెండో గేమ్‌ను సింధు సొంతం చేసుకుంది. మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లింది. డిసైడర్‌లో సింధుకు మంచి ఆరంభం దక్కినా.. తెలుగు తేజం సద్వినియోగం చేసుకోలేదు. 8-4తో చైనా అమ్మాయి ముందంజలోకి వెళ్లింది. లాంగ్ ర్యాలీలతో దూకుడు ప్రదర్శించిన చైనీస్ షట్లర్ ఈ క్రమంలో తప్పిదాలు చేసింది. దీంతో 10-10తో స్కోరు సమమైంది. ఈ సమయంలో పుంజుకున్న హన్ 17-10తో భారీ ఆధిక్యం సాధించింది. ఆ తర్వాత సింధు చేసిన ప్రయత్నం పాయింట్ల అంతరం కుదించేందుకే సరిపోయింది. 21-17తో నిర్ణయాత్మక గేమ్‌తో పాటు క్వార్టర్‌ఫైనల్ బెర్త్‌ను సైతం హన్ వీ సొంతం చేసుకుంది.

ముగిసిన పోరాటం : ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో భారత పోరాటానికి తెరపడింది. మహిళల డబుల్స్‌లో తనీశ క్రాస్టో, అశ్విని పొన్నప్ప జోడీ పరాజయం పాలైంది. ప్రీ క్వార్టర్‌ఫైనల్లో 17-21, 12-21తో మూడో సీడ్ జపాన్ షట్లర్ల చేతిలో అశ్విని, క్రాస్టో ఓటమి చెందారు. తొలి రౌండ్లో భారత షట్లర్లకు వాకోవర్ లభించిన సంగతి తెలిసిందే. ఇక పురుషుల సింగిల్స్ విభాగంలో హెచ్.ఎస్ ప్రణరు సైతం పరాజయం పాలయ్యాడు. ఏడో సీడ్ ప్రణరు 18-21, 11-21తో అన్‌సీడెడ్ చైనీస్ తైపీ షట్లర్ లిన్ చున్ యి చేతిలో కంగుతిన్నాడు

# దంచికొట్టిన ముంబై బ్యాటర్లు..

## చిత్తుగా ఓడిన బెంగళూరు

ఐపీఎల్ 17వ సీజన్ లో ముంబై ఇండియన్స్ (%వీబఎఝఱ దీఛ్వతీం%) గాడిలో పడింది. గత మ్యాచ్ లో ఢిల్లీపై గెలిచి గెలుపు బాట పట్టిన ఆ జట్టు తాజాగా రెండో విజయాన్ని అందుకుంది.

హెూం గ్రౌండ్ వాంఖడే వేదికగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరును 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌సీబీకి ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. కేవలం 23 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కోహ్లీ డకౌట్ అయ్యాడు. ఈ దశలో రజత్ పటీదార్‌తో కలిసి ఫాఫ్ డుప్లెసిస్ జట్టును ఆదుకున్నారు. రజత్ పటీదార్ ట్రేడ్ మార్క్ సిక్స్‌లతో చెలరేగి 25 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

తర్వాత దినేశ్ కార్తీక్ సాయంతో ఇన్నింగ్స్ కొనసాగించిన డుప్లెసిస్ 33 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.డుప్లెసిస్ ఔట్ అయ్యాక దినేశ్ కార్తీక్ విధ్వంకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఆకాశ్ మధ్వాల్ వేసిన 16వ ఓవర్‌లో దినేశ్ కార్తీక్ ఒకే తరహా ఇన్నోవేటివ్ షాట్స్‌తో నాలుగు బౌండరీలు బాదాడు. దీంతో ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 196 పరుగులు చేసింది.మొత్తం మీద బుమ్రా 21 రన్స్ ఇచ్చి 5 వికెట్లు పడగొట్టి సంచలన బౌలింగ్‌తో అదరగొట్టినా బెంగుళూరు మంచి స్కోర్ సాధించింది.

కాగా బ్యాటింగ్ కు అనుకూలంగా ఉన్న వాంఖడే పిచ్ పై ముంబై బ్యాటర్లు చెలరేగి ఆడారు. ఓపెనర్లు ఇషాన్ కిషన్ , రోహిత్ శర్మ తొలి ఓవర్ నుంచే భారీ షాట్లతో విరుచుకు పడ్డారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగి పోయాడు. దీంతో ముంబై పవర్ ప్లేలో 72 పరుగుల చేసింది. తొలి వికెట్ కి ఇషాన్ , రోహిత్ 8.5 ఓవర్లలో 101 పరుగుల జోడించారు. వీటిలో 90 రన్స్ బౌండరీల ద్వారా వచ్చినవే. ఇషాన్ కిషన్ కేవలం 34 బంతుల్లో 7 ఫోర్లు , 5 సిక్సర్లతో 64 పరుగుల చేయగా%ూ%రోహిత్ 38 రన్స్ కి ఔట్ అయ్యాడు. అయితే ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన సూర్య కుమార్ యాదవ్ విధ్వంసం సృష్టించాడు. వరుస బౌండరీలతో విరుచుకు పడ్డాడు.కేవలం 17 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 5 ఫోర్లు , 4 సిక్సర్లు ఉన్నాయి.




సూర్య కుమార్ యాదవ్ 52 రన్స్ కు వెనుదిరిగినా అప్పటికే మ్యాచ్ వన్ సైడ్ గా మారిపోయింది. తర్వాత పాండ్య, తిలక్ వర్మ జట్టు విజయాన్ని పూర్తి చేశారు. దీంతో ముంబై కేవలం 15.3 ఓవర్లలోనే 197 పరుగుల టార్గెట్ అందుకుంది. ఈ సీజన్ లో ముంబై కి ఇది రెండో విజయం.

# పోరాడి ఓడిన నాగల్

### మోంటే కార్లో మాస్టర్స్ 20224

మోంటే కార్లో (మొనాకో) : భారత వర్ధమాన టెన్నిస్ క్రీడాకారుడు సుమిత్ నాగల్ మోంటే కార్లో మాస్టర్స్ 2024 టోర్నమెంట్‌లో పోరాడి ఓడాడు. ఏటీపీ 1000 టోర్నీ ప్రధాన డ్రాకు చేరుకోవటంతోనే రికార్డులు పరంపర మొదలుపెట్టిన నాగల్ తొలి రౌండ్లో అసమాన విజయంతో అందరి దృష్టిని ఆకర్షించాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్లో సుమిత్ నాగల్ పోరాడి ఓడాడు. మూడు సెట్ల పాటు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో 3-6, 6-3, 2-6తో సుమిత్ నాగల్ పరాజయం పాలయ్యాడు. వరల్డ్ నం.7, డెన్మార్క్ ఆటగాడు హొల్గర్ రూనెపై నాగల్ ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. తొలి, చివరి సెట్‌లో వెనుకంజ వేసినా రెండో సెట్‌లో చెప్పుకోదగిన విజయం సాధించాడు. రెండు గంటల 11 నిమిషాల మ్యాచ్‌లో సుమిత్ నాగల్ మూడు బ్రేక్ పాయింట్లతో మెరువగా.. డెన్మార్ ఆటగాడు రూనె ఐదు బ్రేక్ పాయింట్లతో పైచేయి సాధించాడు. పాయింట్ల పరంగా నాగల్ 70-88తో గట్టి పోటీ ఇచ్చాడు. రూనె 15 గేములు గెల్చుకోగా.. సుమిత్ నాగల్ 11 గేమ్‌లతో మెప్పించాడు. మోంటో కార్లో మాస్టర్స్ టోర్నమెంట్‌లో ఓ భారత



ఆటగాడికి ఇదే అత్యుత్తమ ప్రదర్శన కావటం గమనార్హం.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com